చెనెత పరిశ్రమ అభివృద్ధికి ప్రణాళిక —4-వ పేజీ

చెట్టినాడు రైతుల విజయం —3-వ పేజీ

316622

ఆంధ్రపత్రిక.

మదరాసు రాష్ట్రానికి బర్మానుండి బియ్యం —1-వ పేజీ

కాంగ్రెస్‌కార్యవర్గ తీర్మానాలు —1-వ పేజీ

The Andhra Patrika, Madras. | Regd No 1118 | Vol 32 | THURSDAY 13th December, 1945 | No 212 | వెల ఒకఅణా | Founder : K. Nageswara Rao

మే నెలాఖరున ఇప్పటి వైస్రాయి కార్యవర్గసభ్యులకు ఉద్వాసన?

'మా స్వాతంత్ర్యాన్ని అపహరింప ఎవరుప్రయత్నించినా నిరోధిస్తాం'

ఇండొనీసియా ప్రధాని షరీర్ ప్రకటన

బటేవియా, డిసెంబర్ 11. ఉచ్చి ప్రభుత్వపుస్థాపనకై బ్రిటిషువారు జావాకు అదనపు సైనికులను చేరవేసినట్లయితే, ఇండొనీషియను సాయుధులై తమ సర్వశక్తితోను ప్రతిఘటించ కృతనిశ్చయులైయున్నారని, జాతీయ ప్రభుత్వ ప్రధానియైన షారీర్ మంగళవారం నాడు పత్రికా ప్రతినిధుల సమావేశంలో ఉద్ఘాటించాడు.

షారీర్ ఇలా అన్నాడు:

"ప్రస్తుతమున మా ప్రభుత్వ హోదాను గుర్తించినట్లయితే, మేము రాయబారాలు జరపి సక్రమంగా తగవులు పరిష్కరించుకోడానికి తయారే. కాని మా స్వాతంత్ర్యానికే ముప్పువాటిల్లితే మేము ప్రతిఘటించక తప్పదు.

ఆదివారంనాడు ఇండొనీషియన్లు సోకాబోమీవద్ద అటకాయించి నిలిపివేసిన 'కాన్వాయ్'ని భద్రంగా గమ్యస్థానం చేర్చడానికిగాను బాండుంగ్ నుంచి ఒక రక్షణశకటం మంగళవారం పొద్దున్నే బయల్దేరి వెళ్లిందని బ్రిటిష్‌వారు ప్రకటించారు.

యుద్ధఖైదీలుగా ఉండి విడుదలయిన వచ్చి సైనికులు చేస్తున్న అల్లరులు తప్ప బాండుంగ్ ప్రాంతంలో ఇతర శత్రుత్వాలేమీ జరగడంలేదని ఆ ప్రకటన తెలియజేస్తోంది. "బ్రిటిషు, భారతీయ సైనికులు సోమవారంనాడు కొంతమందిని ఎరెస్టుచేసినప్పటికిన్నీ, బాండుంగ్‌లో వచ్చివారికి లూటీచేస్తూనే ఉన్నారు." రైలు పెట్టెలూ మొదలైనవాటిని దొంగిలించుకోవడానికి వీల్లేకుండా, బ్రిటిషువారు బాండుంగ్‌నుంచి తూర్పుకు పోయే రైలు మార్గాన్ని నరికివేశారు.

బటేవియా సరిహద్దుకు 19 మైళ్ల దూరంలో ఇండొనీషియన్లు బాండుంగ్‌కు వెళ్లే దోవపొడుగున 18 చోట్ల రోడ్డు కడ్డంగా అవరోధాలు పెట్టారు, అందుచేత బాండుంగ్‌కు బయలుదేరివెళ్లిన తృతీయ భారతదళం గమ్యం చేరుకొనే టప్పటికి చాలా ఆలస్యమైంది.

సెమరాంగ్ మామూలుగా నిశ్శబ్దంగా ఉన్నది; పట్టణంలో బ్రిటిషు సైనికులు 'కలుపుతీత' సాగిస్తూనే ఉన్నారు.

ఇండొనీషియన్లు విమానాశ్రయాన్ని డాకులను స్వకరణ చేసుకోవాలనే ఎత్తులో ఉన్నారు, కాని, ఇంతవరకు వారిక్కడ బహిరంగంగా పోరాటానికి దిగలేదు.

కొమన్సులో ఇండొనీషియా గూర్చి చర్చ

కామన్స సభలో నేటి రాత్రి ఇండొనీషియా గూర్చి చర్చ జరిగింది. ఇటీవల దూరప్రాచ్యానికి వెళ్లివచ్చిన టాస్క్ రిచర్డ్ (కార్మిక సభ్యుడు) ఇలా అన్నాడు: "డచ్చి ఫ్రెంచిసామ్రాజ్యాల పునస్థాపనమే బ్రిటిషువారి ఉద్దేశం లాగా కనిపిస్తోంది. జావాలోనూ, ఫ్రెంచి ఇండోచైనాలోను జరిగిన కల్లోలమంతా స్థానిక సేనానాయకుల రోషంవల్ల కాదు. వీరు సక్రమంగా సమస్య పరిష్కరించడానికై సాయశక్తులూ పాటుపడ్డారు. కాని మాటిమాటికి అధికారులు హేగ్‌నుంచి బారిస్‌నుంచి తెలివిమాలిన ముండి ఉత్తరువులు పంపుతూ ఉన్నందుకల్ల వేలేమీ చెయ్యలేక పోయినారు. స్థానిక సేనానాయకులకి అధికారమంతా అప్పగించి యున్నట్లయితే సమస్య శాంతియుతంగా పరిష్కారమయి యుండేదనే నమ్మకం. ఇతర దేశాలవలన రాజ్యవిధానంలో బ్రిటిషువారికి జెయ్యిచేసుకొనే అధికారం లేదు.

తమ సామ్రాజ్యంలో భాగస్వామిగా ఉండవలసినదని నవంబరులో డచ్చివారు ఇండొనీషియాకు ప్రతిపాదించారు. ఈ 'భాగస్వామ్యం' చివరికి డొమీనియన్ స్టేటస్ అయినాకాగు. అధివేశ ప్రతి

(2 వ పేజి చూడుడు)

జాతీయపునర్నిర్మాణ కార్యము

పండిత నెహ్రూ విన్నపం

కలకత్తా, డిసెంబరు 11: చరిత్రదృష్టితో గమనిస్తే బ్రిటిషుసామ్రాజ్యపు ఉచ్చదశ గడచిపోయినదనియు సామ్రాజ్యతత్వం మాత్రం యింకా కొంత దానిని అంటుకొనియున్నదనియు చెప్పవలసియున్నదని పండిత జవహర్‌లాలు నెహ్రూగారు కలకత్తా విశ్వవిద్యాలయపు సెనేటు హాలులో విద్యార్థుల సభయందు యీవాళ ఉపన్యసిస్తూ చెప్పారు.

పండిత నెహ్రూగారు యింకా యిల్లా పలికారు. స్వతంత్ర భారతదేశంలో మనం ఏలా వ్యవహరించాలనేదే ప్రధాన సమస్య. బ్రిటిషువారిని భారతదేశంనుండి వైదొలగునట్లు జేయుట అల్పవిషయం. అయితే భారతదేశం అతి ప్రాచీనదేశం కావడంవల్ల సాధకబాధకాలు కలవు. మనదేశం కీర్తివంతంగా శోభిల్లిన గొప్ప దేశం. అయినే అనాదిగా వస్తూఉండే పూర్వాచారాలు మనకు చాలా ఆటంకాలుగ నున్నవని చెప్పవలసియున్నది. పూర్వాచారాల బాధలేకుండా మనం ఒక కొత్త జాతివారని అనుకోగల్గితే మంచిదని కొన్ని సమయములలో నేను అనుకునే వాణ్ణి. బ్రిటిషుప్రభుత్వం భారతదేశంనుండి జెనలిపోయేటప్పుడు దేశంలో తప్పక గొప్పమార్పు సంభవించును. అప్పుడు ప్రజాయత్నము ఉత్సాహములకు చాలా అవకాశాలు ఉండును. పూర్వకాలపు పాతపద్ధతిని మార్చక తప్పదు. అట్టితరి మనము మనశక్తుల్ని వృథాపుచ్చకుండా జాగ్రత్తగా వ్యవహరించడం అవసరం. విద్యార్థులు దేశంయొక్క ప్రతిష్ఠను గౌరవమును నిలబెట్టవలెను. మనజెండా క్రింద కారాదు. అందుకు విద్యార్థులు సర్వశక్తులతో పాటుపడవలెను.

పండిత నెహ్రూగారికి లక్ష రూపాయిలాలు

కలకత్తా స్టాక్ ఎక్సుచేంజి వర్తక సంఘం

కలకత్తా, డిసెంబరు 12: కలకత్తా స్టాకు ఎక్సుచేంజి వర్తకసంఘమువారు పండిత జవహర్‌లాలు నెహ్రూగారికి 1 లక్ష రూపాయిలను బ్యాంకు చెక్కుగా సమర్పించారు. నెహ్రూగారి యిష్టానుసారముగా ఆవసరమైన ప్రజాహితమునకు ఆ మొత్తమును వినియోగించవచ్చునన్నారు. ఎన్నికలకొరకై ముఖ్యంగా వినియోగిస్తే మంచిదని తెలియజేశారు. స్టాకు ఎక్సుచేంజి వర్తకసంఘములోని పండిత విశ్వంభర్ దయాళ్‌వేది మున్నగువారు నెహ్రూగారికి జైహిందు జోహారు చేశారు. ఈ వర్తకసంఘమువారు కాంగ్రెసు నాయకులకు ద్రవ్యవిధిని సమర్పించుట కిదియే మొదటిపర్యాయము.

కేప్టెన్ లక్ష్మి

ప్రభుత్వానికి సమాచారం లేదట

కలకత్తా, డిశంబరు 10: భారత జాతీయ సేనకు నాయకురాలైన కేప్టెన్ లక్ష్మి నరకింపి ఇండియా ప్రభుత్వానికి యింకా ఎట్టి సమాచారం అందలేదని కామన్వెల్త్ వ్యవహారాల సభ్యుడు డా॥ యస్. బి. ఖరేగారు యీవారం సంప్రతింపులలో తెలిపారు.

కేప్టెన్ లక్ష్మి ఇటీవల బర్మారక్షణ నిబంధనల క్రింద కలాలలో నిర్బంధ ప్రవాసములో నుంచబడెనని వార్త అందిన సంగతి పాఠకులకు జ్ఞప్తి గుండవచ్చును.

(అ. ప్రె.)

వేవెల్ సంకల్పంగూర్చి ఢిల్లీ విషయజ్ఞుల అభిప్రాయం

"స్థిరపరిష్కారం తాత్కాలికపరిష్కారం మీదనే ఆధారపడివుంది"

ఏ ఒక్కపక్షం కలిసి రాకపోయినా కార్యవర్గ పునర్నిర్మాణం ఆగదు

[ఆంధ్రపత్రిక న్యూఢిల్లీ విలేఖరి]

డిసెంబరు 12: "తమరందరూ మే నెలాఖరుకు విరమించవలసి ఉంటుంది." అని లార్డ్ వేవెల్ తన కార్యవర్గసభ్యులకు త్వరలోనే చెప్పివేయునని ఇక్కడ విశ్వసనీయ వర్గాలద్వారా తెలియవస్తున్నది.

స్థిరపరిష్కారం హెచ్చుగా తాత్కాలిక పరిష్కారం మీదనే ఆధారపడి ఉంటుందని లార్డ్ వేవెల్ అభిప్రాయం కలకత్తా ఉపన్యాసంలో ఇదే అభిప్రాయం లార్డ్ వేవెలు విశదం చేశారు.

'క్విట్ ఇండియా' కంటే కూడా ఇప్పటి కార్యవర్గసభ్యులు వైదొలగడం ప్రధానమైన విషయంగా ఢిల్లీ రాజకీయవర్గాలు భావిస్తున్నారు. ప్రస్తుత కార్యవర్గసభ్యులకు నోటీసు ఇవ్వడం ద్వారా వేవెల్ తన పట్టుదల సత్సంకల్పం గురించి రాజకీయపక్షములలో నమ్మకం కలిగించగల దని ఇక్కడి విషయజ్ఞులభావన.

జూన్ 1 వ తేదీన కేంద్రశాసనసభయందలి ప్రధానరాజకీయ పక్షముల నాయకులతో సంప్రతించి కొత్తకార్యవర్గాన్ని ఏర్పాటు చేయవచ్చు.

ఏ రాజకీయపక్షం అయినా ఇందుకు సమ్మతించని సందర్భంలో వేవెలు సిమ్లాసభలో మాదిరే ప్రవర్తించునా? ఈ ప్రశ్నకు ఈ దఫా సంతృప్తికరమైన సమాధానం వస్తుందని ఇక్కడ విషయజ్ఞులందరూ విశ్వసిస్తున్నారు.

ఏ పక్షం అయినా సహాయ నిరాకరణంచేస్తే ఆ పక్షాన్ని పదలివేసి వేవెల్ కార్యవర్గాన్ని ఏర్పాటుచేసి తీరునని నమ్ముచున్నారు.

ఆజాద్ హింద్ ఫౌజ్ ప్రశంస

కాంగ్రెస్ కార్యవర్గ తీర్మానాలు

ఇండొనీసియా జాతీయవాదులయెడ సానుభూతి

కలకత్తా, డిసెంబరు 11: కాంగ్రెసు కార్యవర్గ సమావేశం నేటి సాయంత్రం ముగిసింది. ఆఖరు సమావేశంలో అయిదు తీర్మానాలను ఆమోదించారు. సమావేశానంతరం అధ్యక్షులు ఆజాద్ పత్రికావిలేఖరులకు తీర్మానాల ప్రాధాన్యాన్ని విశదపరచారు.

అహింసా విధానంలో కాంగ్రెసు విశ్వాసాన్ని పునరుద్ఘాటన చేయవలసిన అగత్యం ఏమివచ్చిందో ముందు తెలిపారు.

1942 ఆగస్టు సంఘటనలు, ఆజాద్ హింద్ ఫౌజ్ యెడల కాంగ్రెసు సానుభూతి ప్రకటన ఆ సైనికులకు కాంగ్రెసుతోడ్పాటు, ఇటీవల కలకత్తాలో జరిగిన సంఘటనలు అనేక అపోహలకు కారణమైనవనీ, వాటిని తొలగించవలసిన అవసరం ఏర్పడిందనీ ఆజాద్ ముందు చెప్పారు. కార్యవర్గం ఈ మూడింటి నిగూఢ తన వైఖరిని స్పష్టం చేస్తూ విడివిడిగా తీర్మానాలు చేసింది. అహింసా సిద్ధాంతంలో కాంగ్రెసు నమ్మకం 1942 సంఘటనలకు సంబంధించిన తీర్మానంలోనే స్పష్టంగా తెలిపారు.

కలకత్తా విద్యార్థులు కాల్పుల సమయంలో ప్రశంసనీయంగా ప్రవర్తించారని తెలుపుతూ, కాల్పుల గురించి, న్యాయశాస్త్ర నిపుణులతో చేరిన ఒక నిష్పాక్షిక సంఘముచే విచారణ చేయించవలసిందని ప్రభుత్వాన్ని కోరుతూ కార్యవర్గం తీర్మానించింది. విద్యార్థులు అహింసా పద్ధతుల విడనాడలేదనీ, నియమబద్ధులై, ధైర్యంగా, ప్రశాంతంగా ఉన్నారనీ కార్యవర్గం తీర్మానం ప్రకటించింది.

రాష్ట్రపతి ఈ తీర్మానం మీద మాట్లాడుతూ ఆ నవంబరు 21 రాత్రి నాయకులెవరైనా వెళ్లి విద్యార్థులకు సలహా ఇచ్చినటయితే అందరూ శాంతంగా ఇళ్లకు పోయివుండే వారన్నారు.

అసాధారణ పరిస్థితులలో సుభాష్ చంద్రబోస్ ఆజాద్ హింద్ కింద ఫౌజును ఏర్పాటు చేసినారు. ఈ సైనికుల త్యాగం, ధైర్యం, దేశభక్తి కొనియాడ తగియున్నవి. కాంగ్రెస్ వీరినిమాటి నిజంగా గర్వపడుచున్నది. అయినా కాంగ్రెసు తన అహింసా విధానాన్ని వదలివేసిందని భావించడం పొరబాటు. శాంతియుత, శాస్త్రబద్ధమార్గాన స్వరాజ్యాన్ని సంపాదించాలను కాంగ్రెసు సిద్ధాంతంలో మార్పు వచ్చిందని తలంచరాదు. అని విస్పష్టంగా ప్రకటిస్తూ ఆజాద్ హింద్ ఫౌజ్‌ను గురించి కార్యవర్గం తీర్మానించింది.

1942 ఆగస్టు సంఘటనలకు సంబంధించిన తీర్మానములో అహింసా విధానములో కాంగ్రెసు నమ్మకాన్ని కార్యవర్గం బాగా విస్పష్టం చేసింది.

ఆరోజులలో అహింసాత్మక చర్యలుగా పరిగణింప వీలుగానట్టి సంఘటనలు కొన్ని జరిగినవని ఈ తీర్మానం అంగీకరించింది. ప్రజాస్తూపు తగులబెట్టుట, తంతితీగెల తెంపడం, రైళ్ళపు పట్టాలు లేపివేయడం ఇలాంటివి అహింసాత్మక కార్యాలక్రిందకు రావని ఈ తీర్మానం సూచించింది. ఈతీర్మానంలోనే భారతదేశం అహింసా విధానమును అనుసరించడంవల్ల ఇదివర కున్నదూ పొందనటువంటి ఉన్నతస్థానాన్ని పొందినదనికూడా తెలియజేశారు.

బర్మా, మలయాలలోని భారతీయులను గురించి, ఇండొనీసియాను గురించి రెండుతీర్మానాలుకూడా కార్యవర్గం ఆమోదించింది.

బర్మాయులయూ దేశములో ఆజాద్ హింద్ ఫౌజ్ వారికి భారతస్వాతంత్ర్య

(2 వ పేజి చూడుడు)

మదరాసుకు బర్మా బియ్యం

ఒక స్టీమరు మదరాసు చేరినది

మదరాసు, డిశంబరు 12: బర్మానుండి మదరాసుకు బియ్యం తేవటానికి ఇండియా ప్రభుత్వం ఏర్పాటుచేసిన మూడు నావలలో మొదటిది సామ్‌పిల్లు అనేనావ 7 నుండి 8 వేల టన్నులబియ్యంతో మదరాసు రేవును చేరియున్నది. ఈ బియ్యమును రాష్ట్రమున లోటుప్రాంతాలలో పంచడమగును. జపానువారు బర్మా ఆక్రమించినప్పటినుండి అదివరకు భారతదేశము బర్మానుండి సాలుకు దినుసుతిచేస్తూ ఉండిన 25 లక్షల టన్నుల బియ్యము లక్ష్యం కాక పోయినది. యుద్ధం అంతంకాగానే బర్మాబియ్యం తిరిగి ఎప్పుడు వచ్చునా యని రాష్ట్రీయులు ఆతురతతో కాచుకొనియున్నారు. ఇండియా ప్రభుత్వోద్యోగులు హచ్చిన్స, జస్. బట్లర్ గార్లు బర్మా సరుకులకు తోడనే విమానాలలో జల్లి ఆ రెండు దేశాలలో పరిపంటల స్థితిని అరసి 161000 టన్నుల బర్మా సయాము బియ్యమును యీ సంవత్సరాంతంలోగా భారతదేశానికి రవాణాచేయించుటకు ఏర్పాట్లు చేశారు. ఆ ఏర్పాటు ప్రకారం మొదటిస్టీమరు యిప్పుడు మదరాసు చేరినది. ఈ బియ్యమును లోటు ప్రాంతాలవారికి ఇండియా ప్రభుత్వము సరఫరా చేయనున్నది. (అ. ప్రె.)

మలయాలో భారతీయుల నేరవిచారణలు

డిఫెన్సుకు ప్రభుత్వము సర్వసౌకర్యములు

మదరాసు, డిశంబరు 12: జపాను ఆక్రమణకాలంలో ఆ ప్రభుత్వంతో సహకారం జూపిన నేరాలకు అరెస్టు అయియున్న మలయాలోని భారతీయ పౌరులందరిని విడిపించునట్లు మలయా ప్రభుత్వమును సమ్మతింపజేయుటకు ఇండియా ప్రభుత్వము అంగీకరించినది. మలయా ప్రభుత్వము కేసులు పెట్టే భారతీయులకు డిఫెన్సు సౌకర్యాలన్నీ కలుగజేయుటానికి ఇండియా ప్రభుత్వం నిశ్చయించియున్నదనికూడా మలయా భారతీయుల డిఫెన్సు కమిటీ ఇండియా ప్రభుత్వంవద్దకు పంపిన రాయబారాలయొక్క సంభాషణల సర్వసమానముగా తెలియవచ్చినట్లు ప్రకటింపబడుచున్నది. పై కమిటీ తరఫున శ్రీయుతులు యం. తిరుమలరావు, యస్. విశ్వనాథన్, వి. శివరావు, కే. సంతానం గార్లు యీ విషయమును ఓవర్సీస్ శాఖా సభ్యుడు డా॥ ఖరేగారిని యితర ఇండియా ప్రభుత్వోద్యోగులను కలుసుకొని తమ కోర్కెలను విన్నవించుకొన్నారనీ తత్ఫలితముగా ఇండియా ప్రభుత్వము మలయాలో అరెస్టయియున్న భారతీయుల డిఫెన్సుకుగాను న్యాయవాదులను అక్కడికి పంపటానికి యితర సౌకర్యాలు యివ్వటానికి నిశ్చయించినదని కమిటీవారు తెలుపుచున్నారు.

క్షామపీడిత వంగరాష్ట్రానికి ఆజాద్‌హింద్ ప్రభుత్వ సహాయం

లక్షటన్నుల బియ్యం పంపెదమని బ్రిటిష్ అధికారులకు తెలిపిరి

లాల్‌ఖిల్లా విచారణలో డిఫెన్సుసాక్షుల ప్రకటన

లాల్‌ఖిల్లా న్యూఢిల్లీ, డిశెంబరు 11: ఆజాద్ హింద్ ప్రభుత్వము తాలూకు ఉద్యోగులు ఎస్. ఏ. అయ్యరుగారు, లెఫ్టినెంటు కలనల్ లోకనాథముగారు ఈ రోజున సాక్ష్యము చెప్పినారు.

అయ్యరు, సాక్ష్యము చెప్పుటలోతమ ప్రభుత్వమువారు బెంగాలు క్షామానికి ఒకలక్ష టన్నుల బియ్యము పంపుతామని బ్రిటిషువారికి తెలియజేసినట్లు చెప్పినాడు.

కలనల్ లోకనాథము సాక్ష్యములో ఈవిధముగా చెప్పినాడు.

"నేను రంగూనులో లొంగిపోవడానికి పూర్వము పదిహేను రోజులు రంగూన్ ప్రాంతమునంతా మాస్వాధీనములో ఉంచుకొని శాంతి భద్రతలను నెలకొల్పినాము. జపానువారు దండయాత్ర చేసినప్పుడు పదివేలమంది భారతీయులు ఖూనీ అయినారు. అటువంటిఘోరములు జరగకుండా చైనీయుల నయినా బర్మాయుల నయినా భారతీయుల నయినా వారి ధన ప్రాణములను కాపాడవలసిందని సుభాష్ చంద్రబోసు ఆజ్ఞాపించినాడు."

అయ్యరు సాక్ష్యము సారాంశము.

1941 డిసెంబరులో జపానువారు యుద్ధము ప్రకటించినప్పుడు నేను బాంగ్‌కాకు పట్టణములో ఉన్నాను. నేను డిసెంబరు 10 వ తేదీన బర్మానుండా ఇండియా పోవడానికి ప్రయత్నము చేసినాను. కాని ఓడరేవులన్నీ బందు అయిపోయినవి. బాంగ్‌కాకు నగరానికే తిరిగి రావలసి వచ్చింది. 1942 జూన్ మాసం మధ్యలో ఆయుధాలిచ్చు నిమిత్తమై ఉన్న తాయిలాండ్, బర్మా, మలయా, సింగపూరు, ఇండోచైనా, రావా, సుమత్రా, ఫిలిప్పయిన్, హాంగాయి, జపాను దేశాలలో ఉన్న భారతీయుల సమావేశము బాంగ్‌కాకు నగరములో జరిగింది. ఈ ఈదేశాలలో భారతీయులు యిరవై అయిదుమంది లక్షలవరకున్నూ ఉండి ఉంటారు. ఆ సమావేశానికి నేను ప్రేక్షకుడుగా హాజరు అయినాను. బాంగ్‌కాకులో స్థాపించిన ఇండియన్ ఇండిపెండెన్స లీగులో నేను 1942 జులైలో చేరినాను.

హిందూదేశానికి స్వాతంత్ర్యమునుపొందించడమే లీగు ప్రధానోద్దేశము. నేను లీగు ప్రచారశాఖలో పనిచేసినాను, లీగు ప్రధాన కార్యస్థానము బాంగ్‌కాకులోనే ఉండ. 1943 ఫిబ్రవరి మాసాంతాన నేను సింగపూరుపోయినాను. అక్కడ లీగు అధ్యక్షుడు రాసబిహారీబోసును కలుసుకొన్నాను. సాధ్యమయినంత త్వరలో లీగు కార్యస్థానాన్ని బాంగ్‌కాకు నుంచి సింగపూరుకు మారుస్తానని ఆయన నాతో చెప్పినాడు. 1943 ఏప్రిల్ మాసములో మార్పుము ఆరంభము అయింది. లీగుకు సుమారు 75 శాఖా సభ్యులు ఉన్నవి. అన్ని దేశాలలోనూ శాఖాకార్యాలయములు ఉన్నవి. అన్ని దేశాలలోనూ లీగుకు సభ్యులు ఉన్నారు. 7 లక్షల 50 వేల మంది సభ్యులు లీగుకు ఉండి ఉంటారు.

2 వ పేజీ చూడుడు

సౌందర్యమును కుటుంబములో నిలబెట్టుట

"మా అమ్మ నీకు పోటీలో కనబడుచున్నంత సౌందర్యవతిగాయుండేది. గాని యేపోటీలు అయినను ఆమె చర్మలావణ్యమును చూపలేకపోవడా" అని ఆ తల్లి చెప్పుచున్నది. ఆ తల్లి కూడా చర్మసౌందర్యమును అంత అద్భుతముగా నిలబెట్టుకున్నది. తన కుమార్తె కూడా అల్లా చేయవలెనని ఆమె కోరిక. తన కుటుంబపు సౌందర్యమును కాపాడుకొనే రహస్యమును, పియర్సు సబ్బును నిర్మలమైననటిలో వాడే విధానమును, తన కుమార్తెకు శ్రద్ధగా బోధించినది ఈ బోధన సౌందర్యమును కుటుంబములో తరతరాలు నిలిచి వుండేటట్లు చేస్తుంది.

ఇండియాలోనలభై సంవత్సరములనుంచి అందమైన స్త్రీలు ప్రత్యేకముగా విధుర్యునే వాడుచున్నారు. దీని పరిమళము, మృదువైన నురుగు దీనికి సబ్బులలో ప్రాముఖ్యత నిచ్చినవి.

పియర్సు సబ్బు

శాశ్వతముగా సౌందర్యమును కాపాడుటకు

TG. 40-172 TL | A. & F. PEARS, ISLEWORTH, ENGLAND

గంటల పంచాంగం

పార్థివ సం॥ మార్గశిర శు॥ నవమి
1945 సం॥ డిశం 13 గురువారం
సు॥ న రా॥ 9-45 ఉ॥ భా॥ రా॥ 10-52 వర్జ్యం
ప 9-9 మొ॥ 10-40 కు.
శు॥ దశమి డిశం 14 శుక్రవారం
సు॥ న రా॥ 7-35 రే రా॥ 9-22 వర్జ్యం
ప 10-6 మొ॥ 11-36 కు.

ఆంధ్రపత్రిక
పార్థివ సం॥ మార్గశిర శు॥ నవమి
గురువారము

ఆంధ్రరాష్ట్రం గురించి సర్ స్ట్రాతీప్రసంగం

బెజవాడ పురపాలక సంఘము, కృష్ణాజిల్లాబోర్డు మొదలైన స్థానిక సంస్థలు ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఉపన్యసించుచూ, "పరిపాలనా సౌలభ్యము కొరకు ఈ రాష్ట్రాన్ని విభజింపకతప్పదు. ఒక ఇరిగేషను ఇంజనీరు, ఒక రోడు ఇంజనీరు ఉన్నంత మాత్రాన పరిపాలన సామర్థ్యముతో సాగజాలదు." అని మద్రాసు గవర్నరు ప్రథమ నలహాదారు సర్ డి. ఎన్. స్ట్రాతీగారు తెలిపిరి. ఇప్పటి మద్రాసు రాష్ట్రమునుండి ఆంధ్ర జిల్లాలను విడదీసి, భాషా ప్రయుక్త సిద్ధాంతము ననుసరించి ప్రత్యేకాంధ్రరాష్ట్ర నిర్మాణము జరుపవలసినదిగా అనేక సంవత్సరములుగా ఆంధ్రులు కోరుచున్నారు. ఆంధ్రరాష్ట్ర ఉద్యమము కేవలము పరిపాలనా సౌకర్యముకొరకు ఉద్దేశింపబడినదిగాక, అంతకన్న ఉన్నతమైన ఉత్కృష్టమైన ఆశయములతో కూడియున్నది. అయినప్పటికీ కూడ పరిపాలనాసౌకర్యము కూడ ప్రధానవిషయమే. దీనిని పురస్కరించుకొని అయిననూ, ఆంధ్రరాష్ట్ర నిర్మాణావసరమును సర్ స్ట్రాతీగారు గుర్తించుట తృప్తికరమైన సంగతే.

ఇది తమ వ్యక్తిగత భావమని సర్ స్ట్రాతీగారు చెప్పినప్పటికి కూడ, ప్రభుత్వములో వారాక్రమించిన అధికారస్థానమును బట్టి కేవలము ఆ విధముగ పరిగణించుటకు వీలులేదు.

అయితే ఇక కొద్ది మాసములలో ప్రస్తుతమున్న అడ్వైజరుల ప్రభుత్వము అంతరించనున్న సమయములో సర్ స్ట్రాతీగారు ఆంధ్రరాష్ట్ర నిర్మాణావశ్యకతనుగురించి ప్రసంగించుటవల్ల వెంటనే ఆంధ్రులకు ఒరగునదిగాని, ఆంధ్రులు ఆశించతగినదిగాని లేదు. ఆయన రాష్ట్రావశ్యకతను గుర్తించుటే ముఖ్యమైనదనిన అదివేరు సంగతి.

ఆంధ్రరాష్ట్ర నిర్మాణమునకు ఇప్పుడింత అనుకూలముగా సర్ స్ట్రాతీగారు ప్రసంగించిన ఈ సమయములో వారి ప్రభుత్వము ఇంతకు పూర్వము ఆంధ్రుల ప్రాథమిక కోర్కెలనేకమును నిరస్కరించిరని జ్ఞప్తికి రాకమానదు. 1943 సంవత్సరమున ఆంధ్రమహాసభవారు సమర్పించిన నివేదికలోని ఒక్క అంశమును కూడ అమలుజరుపమద్రాసు ప్రభుత్వము ఇచ్ఛగింపలేదు. చిట్టచివరకు ఆంధ్ర జిల్లాలలోని కళాశాలలు ఆంధ్ర విశ్వవిద్యాలయమునకు చేర్చవలెనను సూచన కూడ వీరి అనుమతిని పొందలేకపోయినది. ఆంధ్ర జిల్లాలకు ప్రత్యేకబడ్జెటు తయారు చేయించవలెనను సూచనను త్రోసివేయుచూ, దానికి కాగితము కరువు సిబ్బందిలోటేగాక, సరిహద్దులు కూడ నిర్ణయింపబడవలెనని ఆ విషయమై ఈ విధముగ తెలిపిరి. "ఆ విధముగ ప్రత్యేక బడ్జెటును తయారుచేయుటకు రావలసిన ఆంధ్రరాష్ట్రము నకు తమిళనాడు రాష్ట్రమునకు విస్పష్టముగా సరిహద్దులు ఏర్పడవలసియున్నది. అయితే ఆంధ్రరాష్ట్ర నిర్మాణము విషయమై నిర్ణయము జరుగువరకు సరిహద్దుకమిటీ నియామకము జరుగజాలదు." రాష్ట్ర నిర్మాణ ప్రసక్తిని ఇపు డెత్తుటకు తగిన అవసరకాదనిరి. ఈ సమాధానము "పిచ్చి కుదిరి లేగాని పెళ్లి కుదరదు, పెళ్లి కుదరితేగాని పిచ్చి కుదురు"దన్న సామెతను పోలియున్నది. అంతేకాక కేవలము రాజ్యాంగ నిబంధనలను పురస్కరించుకొని తప్పించుకొన చూచినారు.

ప్రత్యేకరాష్ట్ర నిర్మాణము ప్రత్యేక బడ్జెటు తయారుచేయుటకు అపుడు యుద్ధసమయము కాబట్టి సాధ్యము కాకపోవచ్చును కాని అప్పటికి రెండు పర్యాయములు స్థానికశాసనసభలు భాషాప్రయుక్తరాష్ట్రమును గురించి, ఆంధ్రరాష్ట్రమును గురించి తీర్మానము చేసియున్నపుడు సరిహద్దు కమిటీనైననూ ఏర్పాటు చేసియుండవచ్చును కదా? బహుశః బహుభాషాప్రయుక్తమైన రాష్ట్రమును పరిపాలించుటలో ఇపుడు విభజించుటవల్ల రాగలదని సర్ స్ట్రాతీగారు చెప్పినసౌకర్యము అప్పటికి అనుభవసిద్ధము కాలేదేమో?

ఆంధ్రరాష్ట్రమునకు బెజవాడ, తమిళనాడుకు తిరుచినాపల్లి రాజధానులుగా ఉండిన బాగుండునని, మద్రాసు పట్టణము ఢిల్లీనగరమువలె ప్రత్యేక కమీషనరు రాష్ట్రముగా చేయవచ్చుననిరి. రాష్ట్రములే రానపుడు రాజధానుల గురించి సర్ స్ట్రాతీగారు వెలిబుచ్చిన భావములు ఎంత సమంజసమైనవైనను ఈ సమయములో అవి జిల్లాలలో అలజడికి కారణము కాకపోవు. కాని మద్రాసు నగరమును గురించి వారు సూచించిన ఏర్పాటుప్రశంసనీయమైనది, అంగీకారపురమైనదని చెప్పవలయును

షరీర్ ప్రకటన

1 వ పేజీ తరువాయి

పత్తి అయినా ఇస్తామని డబ్బివారు వెంటనే ప్రకటించాలి. బిక్య జాతి సమితి పథకంయొక్క 106 వ నిబంధనలో, భద్రతాస్థాపనకై సూచించబడిన ఏర్పాట్లప్రకారం, ఇండోనీషియా పరిస్థితులను పరిష్కరించవచ్చునని క్రిబెర్గు ప్రతిపాదించాడు.

అగ్రరాజ్యాలు ఈ సమస్యా పరిష్కారానికై తాము కోరుకొన్న ఇతర రాజ్యాలకూడా కోఆప్టు చేసుకోవచ్చుననీ, బిక్యజాతి సమితితో ప్రసక్తిలేకుండా సమస్య పరిష్కరించినట్లయితే, అనేక ఇతర చిక్కులురాకుండా పోతయ్యనిన్నీ క్రిబెర్గు అన్నాడు.

ఇండియన్ ఓషన్ ప్రాంతంలోని వ్యవహారాలను పరిష్కరించడానికిగాను ఒక స్థానిక సలహాసంఘాన్ని స్థాపించవలెననీ, ఈ సంఘంలో ఫ్రాన్సు, బ్రిటన్ హాలెండులతోపాటు, ఇండియా, ఇండోనీషియా, బర్మా, మలయా, ఫ్రెంచి ఇండోచైనాలకూ ప్రాతినిధ్యముండవలెననీ మేజర్ విగూట్ ప్రతిపాదించాడు.

బాటామ్ అతివాదుల వశమైనది

బటేవియా, డిసెంబరు 11: సింగపూరునుపగ, సుమత్రాలోర్పు తీరానికిన్నీ మధ్యనున్న బాటామ్‌లో రెసిడెన్సీవద్ద ఇండోనీషియా ప్రభుత్వోద్యోగుల నందిరిని అతివాదులు చుంపివేశారనీ, ఇప్పుడా దీవి ముస్లిముల వశమైనదనిన్నీ, డచ్చి పత్రిక "హెట్ డాగ్బ్లాడ్" నేడు ప్రకటించినది.

కాంగ్రెస్ ఎన్నికల ప్రణాళిక

భారత స్వాతంత్ర్యమే అసలు సమస్య

కాంగ్రెస్ అభ్యర్థులకే ఓటివ్వమని విజ్ఞప్తి

[రాష్ట్ర శాసనసభలకు ఎన్నికలు జరుగనున్నవి. కొన్నిరాష్ట్రములలో ప్రారంభం అయినది. అస్సాంలో కాంగ్రెసుకు ఆప్పుడే 12 స్థానాలు లభించినవి. క్రిందటి ఎన్నికలప్పటివలెనే ఈదఫాకూడా కాంగ్రెస్ ఇప్పటిజాతీయ, అంతర్జాతీయ పరిస్థితుల కనుగుణంగా ఎన్నికల ప్రణాళికను ప్రకటించింది. ఆగస్టుతీర్మానమే కాంగ్రెస్ లక్ష్యం అని విస్పష్టంచేస్తూ, కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన ప్రజల అభివృద్ధికెట్టి కార్యములచేయవలెనో ఆ ప్రణాళిక లోనే సూచించినారు. సూచనలు క్రమంగా నిన్నటిపత్రికలో ప్రకటితమైనవి. పూర్తి పాఠం దినవ ప్రకటించడమైనది.]

ఎన్నికల విజ్ఞప్తి

అరువది సంవత్సరములనుండి భారతజాతీయ మహాసభ భారతదేశ స్వాతంత్ర్యమునకై కృషిచేయుచున్నది. ఈ అరువది దీర్ఘ సంవత్సరములలో, కాంగ్రెస్ మహాసభ చరిత్ర, దాస్యశృంఖలలను ఛేదించి స్వాతంత్ర్యముపొంద బ్రయత్నించుచున్న భారత మహాజనముయొక్క చరిత్రయైయున్నది. మొదట చిన్న సంస్థగా నుండిన కాంగ్రెస్ మహాసభ క్రమక్రమముగా వృద్ధినొంది సువిశాలమైన భారతదేశమందంతటను వ్యాపించి పట్టణ ప్రజలకు మాత్రమేగాక మారుమూల పల్లెగ్రామములయందలి ప్రజలకుగూడ స్వాతంత్ర్య సందేశము నందజేసినది. ఈ జనసామాన్యము యొక్క తోడ్పాటుచేనది బలముసంపాదించి, శక్తివంతమైన మహాసంస్థయై, భారతప్రజల స్వాతంత్ర్య సంకల్పమునకు చైతన్య విశిష్టమైన చిహ్నముగా వలరారుచున్నది. సర్వకాలములయందు అది పవిత్రమైన ఈ ఆశయమునకై ఆత్మార్పణము గావించియున్నది. కాంగ్రెస్ పేరను కాంగ్రెస్ పతాక చ్ఛాయలను అసంఖ్యాకులగు నసోదరసోదరీమణులు తాము గైకొన్న ప్రతిజ్ఞను నెరవేర్చుటకై తమ ప్రాణముల నర్పించిరి; అనేక కష్టములపాలైరి. సేవానిరతివల్లను, త్యాగనిరతివల్లను అది భారతప్రజల హృదయకమలములయందు సుస్థిరముగా నెలకొనినది. ఘన జాతికి అవమానకరమగు యెట్టి పనిని అది సహింపకపోవుటచే విదేశీయ పరిపాలనమునకు ప్రతికూలముగా బలీయమగు ఒక ఉద్యమము నది బయలువేర దీసినది.

కాంగ్రెస్ మహాసభ ప్రజల మేలుకై నిర్మాణాత్మకమగు కృషి సాగించుచు, ఇందుతోబాటు స్వాతంత్ర్య సాధనకై నిరంతరముగా పోరాడుచున్నది. ఈ పోరాటములో అది అనేక విషమపరిస్థితుల కెదుర్కొనినది. ఒక గొప్ప సామ్రాజ్యముయొక్క ఆయుధబలముతో అనేక సారులది ఢీకొనినది. శాంతియుతమగు సాధనముల నవలంబించి పోరాడుచునదగుటచే ఈసంఘర్షణలనుండి బ్రదికి బయటబడుట మాత్రమేగాక, ఈ సంఘర్షణలవల్ల బలపడినది. ఇటీవలి 3 సంవత్సరములలో, అపూర్వమగు ప్రజావిప్లవము బయలుదేరి ప్రభుత్వమువారు దానిని క్రూరముగా, నిర్దాక్షిణ్యముగా అణచివేయబ్రయత్నించినమీదట కాంగ్రెస్ మహాసభ తొల్లింటికంటె బలిష్ఠముగా నావిర్భవించినది. కష్టకాలమునందు ప్రజల అండనుండుటచేత భారతజాతీయ మహాసభ ప్రజలకు యిదివరకు కంటె గూడ యెక్కువ ప్రేమాస్పదమైనది.

భాషాప్రయుక్త రాష్ట్ర విభజన

భారతదేశము నందలి ప్రతి పౌరునికి, ప్రతి పురుషునికి ప్రతి స్త్రీకి, సమాన హక్కులు, సమానావకాశములు వుండుటకై కాంగ్రెసు పోరాడుచున్నది. అన్ని సంఘములవారికి, అన్ని మత వర్గముల వారికి ఐకమత్యము కలిగించుటయు, పరస్పర సుహృద్భావము కలిగించుటయు కాంగ్రెసు ఆశయమై యున్నది. తమ వాంఛల ననుసరించి, తమ సంస్కారమునుసరించి యానన్మంది ప్రజలు అభివృద్ధి యగుటకు సంపూర్ణావకాశము లుండవలెనని కాంగ్రెసు భావించుచున్నది యావద్భారత రాజ్యాంగమునకు లోబడి వివిధ ప్రాంతములు మా జీవిత క్రమమును విజ్ఞానమును అభివృద్ధిచేసికొను స్వాతంత్ర్యము వుండవలెనని గూడ కాంగ్రెసు తెలుచుచున్నది. ఇందుకుగాను యిట్టి ప్రాంతములు లేక రాష్ట్రములు సాధ్యమైనంతవరకు భాషాప్రయుక్త రాష్ట్ర సిద్ధాంతము ననుసరించియు, వాని వాని విజ్ఞానము, సంస్కృతి ననుసరించియు యేర్పరుపబడవలెనని కాంగ్రెసు చెప్పియున్నది. సాంఘిక నిరంకుశత్వము పల్లను, ఆన్యాయము పల్లను బాధలు పడుచున్న వారందరి హక్కులను రక్షించబడుట, ఇతరులతో సమానులగుటకు వారికిగల అడ్డంకులను తొలగించుటకును కాంగ్రెసు కంకణము కట్టుకొనియున్నది.

ప్రతిపౌరుని స్వాతంత్ర్యము, ప్రతి పౌరుని ప్రాథమిక హక్కులు రాజ్యాంగ విధానములో గారంటీ చేయబడునట్టి స్వతంత్ర ప్రజాసత్తాకరాజ్య స్థాపనమే కాంగ్రెసువారి సంకల్పము. ఈరాజ్యాంగ విధానము ఫెడరల్ పద్ధతిపై ఆధారపడి యుండవలెనని ఈ ఫెడరేషనులో చేరు భాగములకు స్వపరిపాలన ముండవలెనని, ఆయా భాగముల శాసనసభలు సార్వజనిక వయోజన నియోజన విధానం ద్వారా యెన్నుకొనబడుచుండవలెనని కాంగ్రెసువారి అభిప్రాయము. భారత ఫెడరేషనుతమ యిష్టానుసారము చేరిన వివిధ భాగములయొక్క యూనియనుగా నుండవలెను. ఫెడరేషనులో చేరు వివిధ భాగములకు సాధ్యమైనంత యెక్కువస్వేచ్ఛ యొసంగుటకుగాను అందరికి వర్తించునట్టి ప్రధాన ఫెడరల్ శాఖల పట్టిక సాధ్యమైనంత చిన్నదిగా నుండవలెను. ఫెడరేషనులో చేరు కొన్ని భాగములు వాంఛించి, అంగీకరించినట్లయిన, అందరికి వర్తించుశాఖల పిచ్చికపట్టిక మరియొకటి యుండవచ్చును.

ప్రధాన హక్కులు

రాజ్యాంగవిధానములో ప్రధానహక్కులకు యేర్పాటు వుండవలెను. ఈ హక్కులలో ఈ క్రిందివి వుండును:

1. ప్రతి భారత పౌరుడు తన అభిప్రాయమును స్వేచ్ఛగా, నిరాటంకముగా పలికి బుచ్చు హక్కు కలిగియుండును. స్వేచ్ఛగా సంఘములగాను సమ్మేళనములగాను చేరు హక్కు ప్రతివానికి వుండును. న్యాయశాస్త్రమునకుగాని, నీతికిగాని విరుద్ధముకాని ఒక ఉద్దేశ్యముతో శాంతియుతముగా నొకచోట సమావేశమగు హక్కు ప్రతివానికి వుండును.

2. ప్రతివానికి స్వమతానుష్ఠాన స్వాతంత్ర్యము వుండును. ప్రజాశాంతికిని, నీతికిని విరుద్ధముకాని విధమున ప్రతివాడు తాను ఒకమతస్థుడని చెప్పుకొని, ఆ మత ధర్మములను అనుష్ఠించు స్వాతంత్ర్యము వుండును.

3. మైనారిటీల యొక్కయు, వివిధ భాషాప్రయుక్త విభాగములయొక్కయు విజ్ఞానము, భాష, లిపి రక్షింపబడును.

4. మత, వర్ణ, జాతి, స్త్రీపుం విచక్షణలేకుండా భారతదేశ పౌరులందరు న్యాయశాస్త్రరీత్యా సమానులుగా నుందురు.

5. ఒకమతమునకు, వర్ణమునకు, జాతికి స్త్రీ పురుష జాతులలో నేదో ఒకదానికి జెందిన మాత్రముచేత ఉద్యోగములలోను, గౌరవ పదవులలోను, వృత్తి, వాణిజ్యానికమునందును యెవ్వరికిని యెట్టి ప్రతిబంధకములు వుండవు.

6. ప్రభుత్వ ద్రవ్యముతోను, స్థానిక సంస్థలతోను నిర్వహింపబడునట్టి లేదా జన సామాన్యముయొక్క ఉపయోగమునకై ప్రయోజేటు వ్యక్తులచే ప్రతిష్ఠింపబడినట్టి బావులు, చెరువులు, రోడ్లు, పాఠశాలలు, ప్రజలు సమావేశమగు తావుల విషయమున పౌరులందరికి సమాన హక్కులు వుండును.

7. తనవద్ద ఆయుధము లుంచుకొను హక్కు, ఆయుధములు ధరించు హక్కు ప్రతివానికి వుండును. కాని ఈహక్కు ఈ విషయమున గావింపబడు నియమ నిబంధనలకును, మినహాయింపులకును లోబడియుండవలెను.

8. న్యాయశాస్త్రము ననుసరించితప్ప యెవ్వరి స్వేచ్ఛకు భంగము కలిగింపరాదు, యెవ్వరి యిండ్లలోనికి ప్రవేశింపరాదు, యెవ్వరి ఆస్తిని జప్తుచేయరాదు.

9. అన్నిమతముల విషయమున ప్రభుత్వము తటస్థముగా నుండును.

10. వోటింగు అధికారము సార్వజనిక వయోజన వోటింగు విధానము ననుసరించి యుండును.

11. ఉచితనిర్బంధ ప్రాథమిక విద్యకై ప్రభుత్వమువారు యేర్పాట్లు చేయుదురు.

11. భారతదేశములో నెచ్చటబట్టిన నచ్చట తిరుగుటకును, ఎచ్చటబట్టిన నచ్చటవుండి అచ్చట నివాసమేర్పరుచుకొనుటకును తమ యిష్టమువచ్చిన వృత్తులనుగాని, వ్యాపారముగాని చేయుటకును ప్రాపిక్యమను విషయమునను న్యాయరక్షణ విషయమునను యితరులతో సమానముగా మానవబడుటకును ప్రతివానికి స్వాతంత్ర్యము వుండును.

నెనుకబడియున్నట్టి అణచివేయబడినట్టి ప్రజల రక్షణకును, అభివృద్ధికిని అవసరమైన యేర్పాట్లన్నియు ప్రభుత్వమువారు చేయుదురు. వారు శీఘ్రముగా అభివృద్ధిమై జాతీయ జీవనములో యితరులతో సమానులగుట కావలసిన యేర్పాట్లన్నియు ప్రభుత్వమువారు చేసెదరు ముఖ్యముగా కొండజాతులవారి యభివృద్ధికి వారిసంస్కారమునకు అనుగుణమైన విధమున ప్రభుత్వం వారు తోడ్పడెదరు. షెడ్యూల్డు తరగతుల విద్యాభివృద్ధి, సాంఘిక, ఆర్థికాభివృద్ధికి తోడ్పడెదరు.

100 సంవత్సరముల విదేశీయపాలనమువల్ల శీఘ్రాభివృద్ధి ఆరికట్టబడినది; వెంటనే పరిష్కారము కావలసిన అనేక ముఖ్య సమస్యలు ఉత్పన్నమైనవి. ఈ కాలములో విదేశీయులు దేశసంపత్తిని కొల్లగొట్టుటవల్ల జనసామాన్యము కడుంగడు దీనస్థితిలోను, అన్నముతేక అల్లాడవలసిన అవస్థలోను పడియున్నారు. భారతదేశము రాజకీయముగా అస్వతంత్రస్థితియందుండుట, అవమానకరమగు స్థితిలో నుండుట మాత్రమేగాక ఆర్థికముగాను, సాంఘికముగాను, వైజ్ఞానికముగాను, ఆధ్యాత్మికముగాను దుర్భరదుస్థితికివచ్చినది. యుద్ధసమయములో బాధ్యతావిరహితులగు అధికారులు, భారతీయుల క్షేమమును, అభిప్రాయములను పాటించకుండ ద్రవ్యాపహరణ విధానమును సాగించుటచేతను, పరిపాలనలో అసమర్థతజూపుటవల్లను ఘోరమగు క్షామము, దేశమందంతట ప్రజలకు దురవస్థ సంప్రాప్తమైనది.

బీదతనము భారతదేశములో సర్వవ్యాప్తముగానే వున్నప్పటికి ఈ బీదతనము ముఖ్యముగా గ్రామసీమలకు సంబంధించిన సమస్య. భూమిపై ఒత్తిడియెక్కువగుటచేతను, సంపత్తును వృద్ధిచేయు యితర వృత్తులు లేకపోవుటచేతను ఈసమస్య యేర్పడినది.

బ్రిటిషు పరిపాలనలో భారతదేశము క్రమక్రమముగా భూమియే ప్రధానాధారమైన దేశమైనది. పనిచేయుటకు, ఉద్యోగములు చేయుటకు అవకాశములు భారతీయులకు లేకుండా పోయినవి. ఈ కారణముచేత అత్యధిక సంఖ్యాకులగు ప్రజలు భూమిపై ఆధారపడవలసిన వారైరి. ఈ భూమి చిన్నచిన్న ఖండములై పోయినది. ఈ చిన్నఖండములను సాగుచేయుట లాభసాటి కాకున్నది. కనుక భూమికి సంబంధించిన సమస్యను సర్వతోముఖముగా విచారించుట త్యవసరమైయున్నది. వ్యవసాయమును శాస్త్రీయపద్ధతులపై అభివృద్ధి చేయవలసియున్నది. భారీ పరిశ్రమలను, మధ్యరకపు పరిశ్రమలను, చిన్నపరిశ్రమలను యేర్పరచి, అభివృద్ధి చేయవలసియున్నది. సంపదను వృద్ధిచేయుటకు మాత్రమేగాక, భూమిలో పనిచేయుచున్న వారిని యితర పనులకు మరలించుటకు పరిశ్రమల నేర్పరుచుటవసరమైనది.

పరిశ్రమలకు ప్లానులు వేయుటలోను, పరిశ్రమలను వృద్ధిచేయుటలోను సంఘముయొక్క సంపత్తి సాధ్యమైనంత యెక్కువగుట లక్ష్యముగానుండు లక్ష్యవసరమేమైనను, క్రొత్త నిరుద్యోగ సమస్యను తెచ్చిపెట్టు విధమున పరిశ్రమలను వృద్ధిచేయరాదు. ప్లానింగువల్ల సాధ్యమైనంత యెక్కువమందికి ఉద్యోగములు లభించవలెను. దృఢకాయుడగు ప్రతివానికి పని దొరుకునట్లు చూడవలెను. భూమిలేని కూలివారికి యితర పనులుచూపవలెను. వ్యవసాయ సంబంధమైన పనులు, పారిశ్రామిక సంబంధమైన పనులు వారికి దొరుకునట్లు చూడవలెను.

భారతదేశము, నందలి భూమి అమరకపు విధానమును సంస్కరించుట అత్యవసరమైయున్నది. ఇట్టి సంస్కరణను సాగించుపట్టున రయితుకును ప్రభుత్వమువారికిని మధ్యనున్న దళారీలను తొలగింపవలసియున్నది. కనుక సరసమైన నష్టపరిహార మొసంగి ఈ మధ్యవర్తుల హక్కులను కొనవలసియున్నది. వృత్తులు, భూస్వాములు యిప్పటివలెనే ముందుగూడ వ్యవసాయము చేయుచున్నప్పటికి భారతదేశ పరిస్థితులకు అనుగుణమగు సమష్టి వ్యవసాయ పద్ధతిని నెలకొల్పుటవసరము. వ్యవసాయకుల ఆమోదము సుహృద్భావము పున్నప్పుడే యిట్టి మార్పు గావింపవీలగును. కనుక ప్రభుత్వ సహాయముతో భారతదేశమునందలి వివిధ ప్రదేశములలో ఎక్స్పెరిమెంటల్ కోఆపరేటివ్ ఫారములను యేర్పరుచుట సముచితము. ప్రదర్శనలకు పరిశోధనలకును గాను ప్రభుత్వమువారికి పెద్ద క్షేత్రము లుండుటగూడ అవసరము.

గ్రామ వ్యవస్థ

భూములను, పరిశ్రమలను వృద్ధిచేయు పట్టున గ్రామవ్యవస్థకును, పట్టణవ్యవస్థకును సమత్వముండునట్లు చూడవలెను. ఇదివరలో పల్లెలు నష్టపడినవి. ఈ పల్లెలు నష్టపడుటవల్ల పట్టణములు, నగరములు సౌభాగ్యవంతములైనవి. దీనిని సరిచేసి గ్రామప్రజల జీవిత ప్రమాణమును పట్టణ ప్రజల జీవితప్రమాణముతో సమముగావింపవలెను. పరిశ్రమలను యేదో ఒక రాష్ట్రములో కేంద్రీకరింపరాదు. వీలైనంత వరకు వానిని అన్ని రాష్ట్రములలోను పరచవలెను. వ్యవసాయము, పరిశ్రమలు, ప్రజల యోగక్షేమము, ఆరోగ్యము వృద్ధికావలెనన్న భారతదేశమునందలి మహాసదుల శక్తినంతటిని సరిగా ఉపయోగించుకొనవలసియున్నది. ఇప్పుడు ఈ నదులలోని నీరు వ్యర్థముగా పోవుచున్నది. ఇందుకుగాను నదుల కమీషను నొకదానిని యేర్పరుపవలెను. నదీజలమును బాగుగా ఉపయోగించుకొని, దానిని గ్రామప్రజల అభివృద్ధికై ఉపయోగించుట ఈకమీషను కర్తవ్యమై యుండవలెను. సాగుపు వృద్ధి చేయు బాధ్యతను, పొలములకు నీరు నిరంతరముగా సరఫరా యగునట్లు చూచు బాధ్యతను, వరదలు రాకుండచేయుట, నులేరిగూను నిర్మూలించుట, హైడ్రో-ఎలెక్ట్రిక్ శక్తిని అభివృద్ధి చేయుటమున్నగు పనులను నిర్వహించు బాధ్యత ఈ కమీషనుపై నుండును. పరిశ్రమలను, వ్యవసాయమును, వృద్ధిచేయుటకుగాను నీటినుండి వచ్చు విద్యుచ్ఛక్తిని పెంపొందింపజేయుటవసరము.

వైజ్ఞానికముగాను, ఆర్థికముగాను, నైతికముగాను ప్రజలను ఉన్నతస్థితికి తీసికొనివచ్చి, ముందు వారికి కలుగనున్న అవకాశములను ప్రజలు బాగుగా ఉపయోగించుకొనగలవారినిగా చేయుటకు జనసామాన్యముయొక్క విద్యకు తగినయేర్పాట్లు చేయవలెను. భారతజాతి అభివృద్ధికి ఆరోగ్య సంబంధమైన యేర్పాట్లు అత్యవసరమగుటచే హానికి విరివిగా యేర్పాట్లు చేయవలెను. ఇతర విషయములయందువలె ఈ విషయమునందును గ్రామసీమల యందు నివసించు ప్రజల అవసరములకు ప్రత్యేకప్రాముఖ్యమొసంగవలెను. గర్భిణులకు, ప్రసూతులకు, శిశురక్షణకు ప్రత్యేక యేర్పాట్లు వుండవలెను.

ఈ విధముగా, జాతీయ కార్యకలాపములకు సంబంధించిన ప్రతిశాఖలోను ప్రతి వ్యక్తి అభివృద్ధికి సమానావకాశములుండు పరిస్థితులను అందరికి సాంఘిక భద్రతయుండు పరిస్థితులను కల్పింపవలెను.

వైశ్వజనీనముగా విస్తరించి మానవ జీవిత విధానమున కనుదినమున నవీనాకృతిని కల్పిస్తోంది, దీని ప్రాముఖ్యత మున్ముందు ఇంకను వృద్ధికానున్నది.

పారిశ్రామిక, వ్యావసాయిక, సాంస్కృతిక పురోగమనము, దేశరక్షణము అన్నియుకూడా విజ్ఞానముమీదనే ఆధారపడియున్నవి. వైజ్ఞానిక పరిశోధన సమాజముయొక్క ప్రధాన ప్రాతిపదికోద్యమము, అందుచేత వైజ్ఞానిక పరిశోధనను సరిగా వ్యవస్థాపించి దానిని పెద్దయెత్తున ప్రోత్సహించవలసియున్నది.

శ్రమికులకు కనిష్ఠ వేతనములు

పారిశ్రామిక కార్మికుల శ్రేయస్సును దృష్టిలో ఉంచుకొని సమాజము వారిని అన్నివిధములా కాపాడవలయును. దేశముయొక్క ప్రస్తుత ఆర్థికపరిస్థితులలో వీలైనంతవరకు అంతర్జాతీయ ప్రమాణములకు అనురూపముగా, కార్మికులకు కనిష్ఠ వేతనములను జీవిత ప్రమాణమును, నివాస సౌకర్యములను ఏర్పరచవలయును. కార్మికులకును యజమానులకును మధ్యరచ్చే తగవులను పరిష్కరించడానికిగాను పరిష్కార సంఘముల నేర్పరచవలయును.

వార్ధక్యము, వ్యాధిగ్రస్తత నిరుద్యోగము, మున్నగు ఆపదలయందు కార్మికులకు ఆధారభూతముగా కొన్ని భీమారక్షణ సౌకర్యములనేర్పరచవలయును. కార్మికులు స్వసంఘ శ్రేయోర్థమై కార్మిక సంఘముల నేర్పరచుకొనుటకు హక్కు ఇవ్వవలెను.

చిరకాలమునుంచి రైతు జనులు ఋణబాధవల్ల క్రుంగిపోతున్నారు. ఇటీవల కొంతవరకు వారి ఋణభారము కొన్ని కారణాలవల్ల తగ్గిపోయినప్పటికిని అది పూర్తిగా తొలగిపోలేదు. కనుక కోఆపరేటివ్ సొసైటీల నేర్పరచి వారికి కావలసిన పరపతిని కలుగజేయవలెను. ఋణపరపతికి మాత్రమే కాక ఇతర ప్రయోజనముల కొరకుకూడా గ్రామాల్లోనూ బస్తీలలోనూ కోఆపరేటివ్ సొసైటీలు ఏర్పాటుచేయాలి. చిన్న చిన్న పరిశ్రమలకు ఈ సొసైటీల ద్వారా ప్రోత్సహించి వృద్ధిచేయాలి.

దేశానికి కావలసిన కృషివాణిజ్య వ్యాపార పరిశ్రమాది విషయములలో సర్వతోముఖమై అభివృద్ధి కలుగుటకై ఒకనిర్ణీతమైన పథకమును తయారుచేసి కార్యక్రమం సాగించాలి. కాని ప్రభుత్వవర్గము చాలా అసమర్థముగా అవకతవకగా వ్యవహరించడంవల్ల లక్షలకొలది జనులు తినతిండిలేక చనిపోతున్నారు. కట్టుకొనుటకు బట్టలు కూడా కరువైనవి. మానవజీవితమునకు ముఖ్యావసరములైన అన్నవస్త్రములు సక్రమంగా సరఫరా కాకపోవుటకు ఆయా సరఫరాశాఖలలో ఏర్పడిన దుష్ప్రవర్తనముముఖ్యమైన కారణమైయున్నది. ఇది చాలా దుస్సహము. ఇట్టి ప్రభుత్వ వ్యవహారలోపములను వెంటనే సంస్కరించవలసియున్నది.

విదేశాంగ విధానము

స్వతంత్రరాజ్యముల అఖిల ప్రపంచ సమాఖ్య ఏర్పడవలెనని కాంగ్రెసు కోరుచున్నది. అట్టి సమాఖ్య ఏర్పడువరకు భారతదేశము అన్ని దేశాలవారితో సఖ్యతను వృద్ధిచేసుకోవాలి. ముఖ్యంగా దూరప్రాచ్య దేశములతోనూ ఆగ్నేయ ఆసియా రాజ్యములతోనూ పశ్చిమ ఆసియా దేశములతోను భారతదేశమునకు అనేకవేల సంవత్సరములనుంచి సంస్కార సంబంధములు అనేకము కలవు. అట్లే ఇరుగుపొరుగు రాజ్యాలతో భారతదేశము ఎక్కువగా మైత్రి నెంపొందింపజూడవలసియున్నది. ఆత్మరక్షణకొరకున్నూ భవిష్యత్ వ్యాపార అభివృద్ధికొరకున్నూ ఈ సన్నిహిత

4 వ పేజీ చూడుడు

కి॥శే॥ మోతే గంగరాజుగారు

ఏలూరు, డిసెంబరు 11: మోతే గంగరాజుగారు ఈ వుదయం తమ 74 వ ఏట పరమపదించారు. వీరు వితరణశీలురు. వీరి సహాయం పొందని ధర్మసంస్థలు ఏలూరులోనే కాక, యావదాంధ్రదేశంలోనూ బహు కొద్దిగా ఉన్నవి. ఇవాళ అన్నిదుకాణాలు కట్టేశారు. ఇద్దరు కుమారులైలు, ఒక కుమార్తెను ఉన్నారు. శవం ఊరేగింపులో 10 వేలమంది పాల్గొన్నారు.

లాల్‌ఖిల్లా విచారణ

1 వ పేజీ తరువాయి

1943 జూలైమాసములో సుభాష చంద్రబోసు సింగపూరు వచ్చినాడు. జూలై 4 వ తేదీన సింగపూరులో తూర్పు ఆసియాఖండములో నివసిస్తున్న భారతీయ ప్రతినిధులు (లీగ ప్రతినిధులు) సమావేశము జరిగింది. ఆ సమావేశములో రాస బిహారీబోసు తన అధ్యక్ష పదవిని సుభాష చంద్రబోసుకు ఇచ్చివేసినాడు. నేను ఆ సమావేశానికి హాజరు అయినాను. సుభాష చంద్రబోసు అధ్యక్షుడయిందుకు సమావేశములో బ్రహ్మాండమయిన ఉత్సాహము వచ్చింది. ఆజాద్ హింద్ ప్రభుత్వము తాత్కాలిక స్థాపనము చేయవలెనని అధ్యక్షుడు బోసు ప్రకటించినాడు. సభాసదులందరున్నూ సంతోషించినారు. బోసు ప్రతిపాదనను బహిరంగముగా చర్చించినారు. 1943 అక్టోబరు 21 తేదీన సింగపూరులో లీగు ప్రతినిధులు తిరిగి సమావేశము అయినారు. నేను హాజరు అయినాను.

తాత్కాలిక ఆజాద్ హింద్ ప్రభుత్వ స్థాపనము బోసు ప్రకటించినాడు. ఆ ప్రభుత్వ సభ్యులపేర్లనున్నూ తెలియజేసినాడు. బోసు ప్రభుత్వప్రమాణము చేసినాడు. ఆయన తరువాత ఆ ప్రభుత్వము త



ఫోటో కెమెరా
రు. 5-12 మాత్రమే

ఏ యిబ్బంది లేకుండ చక్కని ఫోటోలను తీసుకొనే టట్లు యీ కెమెరా ఖచితమైన డిజైనులో తయారు చేయబడినది. దీన్ని వాడటం చాల సులభం. కొద్ది ఖరీదులో యిది నిజముగా ఆకర్షణీయమైన కెమెరా. మీకు నచ్చకపోతే ఖరీదు వాపసు చేయబడును. బాక్సు కెమెరా, ఫిలిం, కార్డులు, కెమికల్సు, వాడే విధం అన్నిటితో రు. 5-12 ప్రత్యేకరకము రు. 7-4 పోల్డింగు రు. 15/- ప్యాకింగు పోస్టేజి రు. 1/- జాబులు ఇంగ్లీషులో వ్రాయవలెను.

Imperial Chamber of Science,
A. P. P. B. 61, LAHORE. A (2-29)

ధృఢమైనవీ, మన్నగలవీ



సింగిల్: బూడిదరంగువి తెలుపు చేసినవి, 60 నులుచి 150 వరకు. డబుల్: బూడిదరంగువి, తెలుపు చేసినవి, మెర్సిరైజు చేసినవి 2/140 వరకు



బటాస్ షూకంపెనీ స్పిన్నింగ్ & వీవింగ్ కంపెనీ లిమిటెడ్

మిల్లులు: బైకుల్లా, బొంబాయి.
ఆఫీసు: లక్ష్మి బిల్డింగ్, బిల్లార్డ్ పయర్, ఫోర్ట్, బొంబాయి.

Adarts.—KM. 64. Telugu.



పడిసెబొరం, గొంతునొప్పితో సామాన్యదగ్గు ప్రారంభమవుతుంది. దానిని అశ్రద్ధచేసినచో రొమ్ముపడిశెము, ఉబ్బసము, చివరకు క్షయ, ఇటువంటి ప్రమాదకరమైన వ్యాధులలోకి దింపవచ్చును. అప్పటికప్పుడే దానికి చికిత్సచేసి నిర్మూలించిన ఒక జీవితం రక్షింపబడ వచ్చును.

గ్లికొడిన్ టెర్ప్ వసాకా సామాన్య దగ్గుకు యోగ్యమైన ఔషధముగా డాక్టర్ల చేత ఎన్నబడి సిఫారసు చేయబడుచున్నది. దానిలోవున్న ప్రశస్తమైన మూలికలు దగ్గు మూలస్థానమును ప్రవేశించి అచ్చటి దోషమును తొలగించి దగ్గును పూర్తిగా నివారించు శక్తి గలవి.

ప్రమాదకరమైన వ్యాధి లక్షణములున్నప్పుడు మీ డాక్టరు సలహా తీసుకొండి.

గ్లికొడిన్ టెర్ప్ వసాక్
దగ్గును వుపశమింపచి, నివారించును

అలంబిక్ కెమికల్ వర్క్సు కంపెనీ, లిమిటెడ్, బరోడా

AL. 257—Zh.

మద్రాసు ప్రెసిడెన్సీకి సోల్ డిస్ట్రిబ్యూటర్లు:
అలెంబిక్ డిస్ట్రిబ్యూటింగు యేజన్సీ (మద్రాసు)
154, సైనియప్పనాయక్ వీధి, పి. టి. మదరాసు.

ఆంధ్రవిశ్వకళాపరిషత్తు సేవాప్రశంస

వికమదేవవర్తగారి ప్రసంగం

(స్వకీయ విలేఖరి)

గుంటూరు, డిసెంబర్ 7: ఆంధ్రవిశ్వకళాపరిషత్తు చేస్తున్న సేవను ప్రశంసిస్తూ స్నాతకోత్సవ సందర్భంలో జయపురం రాజా శ్రీ విక్రమదేవవర్మగారు ఈవిధంగా ప్రసంగించారు:

"పట్టభద్రులారా మీకు ఇదే నా ఆశీర్వాదములు. పురుషార్థముల నేమరకుండ, ఆత్మగౌరవము కాపాడుకొనుచూ ధర్మమార్గము తప్పక, లోకక్షేమకరమైన పద్ధతిలో మీమీ స్థానములనలంకరించి లోకయాత్ర జరపండి. మీగు సుఖపడి ఇతరులను సుఖపెట్టండి. దీన్ని మించిన ఉపదేశములేదు.

యుద్ధ వాతావరణ ఫలితముగా మన విశ్వకళా పరిషత్తుకు చాల యిక్కట్లు వాటిల్లినవి. ఈ ఇక్కట్లలో మొదటిది స్థాన భ్రంశము. రెండవది స్థలాంతరవాసము. సంకుచిత ప్రదేశమున అసంకుచితమైన మేధాసంపదతో మన పరిషత్తు కార్యక్రమమును నడిపింపగలిగిన సమర్థులు శ్రీ రెడ్డిగారు. మరల నీవిశ్వకళా పరిషత్తునకు యథాపూర్వకమైన స్థితిని సంపాదించి ఇతోధికమైన అభివృద్ధిని శ్రీ రామలింగారెడ్డిగారు సాధించగలరని నాకాశ్వాసము.

ఆంధ్రుల భాగ్యోదయమే ఈ కళాపరిషత్తు లక్ష్యము. ఇది ఆంధ్రులకు ఏమి చేసినదనే ప్రశ్న రావచ్చును. ఉన్నత విద్య, విద్యకుపదగిన అవకాశము, అవకాశమునకు తగిన అభ్యున్నతి కలిపించుటే దీని ఆశయము. ఇది ఒకవాటి పనికాదు. ఈపరిషత్కళాశాలలో పండిత ప్రకాండులు విద్యాబీజములను నాటి, పెంపొందింపజేయుచున్నారు. ఇదివరలో ఎం. ఏ. పరీక్షలో తృప్తి పడుచున్న ఆంధ్రయువకుడు, నేడు పి. హెచ్. డి; డి. ఎస్సి. పట్టములకు అవకాశములు లభించియున్నవి. మొత్తమువీద పరిషత్తు శాఖలు అభివృద్ధి పొందుచున్నవి. మత్పూర్వుడైన శ్రీ రామచంద్రదేవ నామాంకితమైన పదార్థవిజ్ఞానశాస్త్రశాఖ నేడు విశ్వకళాపరిషత్తుకు గర్వహేతువై యున్నది. దీనికి డా॥ భగవంతంగారు నిర్వాహకులు. ఇటులనే రసాయన, భూగర్భ పరిశోధన మొదలైన శాఖలుకూడా పనిచేయుచున్నవి. న్యాయ, వ్యవసాయ కళాశాల స్థాపనవల్ల కొన్నిలోట్లు తీరినవి. అచిరకాలములోనే స్థాపించబడబోతున్న ఇంజనీరింగ్ కళాశాలవల్ల కార్మికజ్ఞానాభివృద్ధియు చేకూరగలదు.

ఉపాధ్యాయులు శ్రీ రెడ్డిగారు ప్రభుత్వముద్దప్రతి సంవత్సరమూ లక్షరూపాయలు అదనముగ తీసుకు రాగలిగినారు. దీనివలన ఇందలి ఆచార్యులకు తుష్టియు, పరిషత్తుకు పుష్టియు సమకూరగలవని ఆశించుచున్నాను. తుమ్మలపల్లి హరినారాయణగారు విద్యాదానము నిమిత్తము 50 వేల విగాళము ఇచ్చినందుకు వారిని ప్రశంసించుచున్నాను. ఆంధ్రదేశములోని ధనవంతులందరూ ఇదే మార్గమును అనుసరించవలెను."

పట్టభద్రులు

656 మంది భట్టభద్రులు హాజరై తమ పట్టములు తీసుకున్నారు. 271 మంది హాజరు కాకుండానే డిగ్రీలు పొందినారు.

నేషనల్ స్పిన్నింగ్‌క్లబ్

బందరులో ప్రారంభోత్సవం

(స్వకీయ విలేఖరి)

బందరు, డిసెంబరు 9: స్థానికజాతీయ సేవాసంఘమువారి యాజమాన్యాన 'ఆంధ్రకేసరి' ఆఫీసు ఆవరణలో నేషనల్ స్పిన్నింగ్‌క్లబ్బుకు నిన్న సాయంకాలం శ్రీ వేమూరి విఠల్‌బాబుగారు ప్రారంభోత్సవం జరిపారు. శ్రీ పి కోదండరామస్వామిగారు అధ్యక్షత వహించారు. చేతి పారిశ్రామికాభిలాషులు చాలామంది హాజరైనారు ఆహింసా సిద్ధాంత ప్రాధాన్యాన్ని, రాట్నప్రాముఖ్యాన్ని గురించి విఠల్‌బాబుగారు ఉపన్యసించారు. ఖద్దరు ఉత్పత్తికి ప్రతివారూ ముందంజవేయాలని ఉద్బోధచేశారు.

శ్రీ తంగిరాల వీరరాఘవరావుగారు, ఆర్. ఎన్. అంజనేయశాస్త్రి మొదలైన వారుకూడా రాట్నప్రాముఖ్యాన్ని గురించి ప్రసంగించారు. సమావేశానంతరం లక్ష్మీపతిశాస్త్రిగారు సభ్యులకు అల్పాహారవిందు చేశారు.

పంచదార రేషనింగు

గుంటూరు, డిసెంబరు 8.—రెవెన్యూ అధికారులు పంచదార రేషనింగును గతవారంనుంచీ ప్రారంభించారు. బియ్యం రేషను కార్డులు తెచ్చినవారికి వారి అవసరాన్ని బట్టి తాలూకా ఆఫీసులో తాత్కాలికముగా పంచదార యిస్తున్నారు. కార్డులు తరువాత ఇవ్వబడుతవి.

అనంతపురం ఇంజనీరింగ్ కాలేజీ

విద్యాశాఖ డైరెక్టరుకు ప్రముఖులవిజ్ఞప్తి

(స్వకీయ విలేఖరి)

అనంతపురం, డిసెంబరు 10: యం. లక్ష్మీనారాయణరావు, ఎస్. శ్రీనివాసులు, పి. బయపరెడ్డి, కె. ఎస్. రాఘవాచార్యులు, పెపి లక్ష్మయ్య, టి. వెంగల్రాయశెట్టి, జి. వెంకటరెడ్డి, ఆర్. సూనుమంతరావు, ఎస్. ఆదినారాయణరావు గారలు మద్రాసు విద్యాశాఖ డైరెక్టరు సావూర్‌గారు ఇక్కడికివచ్చిన సందర్భములో నిన్నవారిని సందర్శించారు. అనంతపురంలో, ఇంజనీరింగు, మెకికల్ మున్నగు కళాశాలలుస్థాపించాలి బి. ఎస్. సి. లో ఆనర్సుకోర్సు ప్రారంభించాలి విద్యార్థినులకు ప్రత్యేక వసతిగృహం సరుపాయం కల్గించాలి. అని కోరుతూ విజ్ఞప్తి చేశారు. డైరెక్టరుగారు సానుభూతిగా వినారు. ఇంజనీరింగు కళాశాలను స్థాపించడానికి యుద్ధానంతర ప్రణాళికలో సూచనలో ఉన్నది. వసతిగృహం విషయం ఆలోచిస్తాను. ఆనర్సు తరగతులు మద్రాసులో తప్ప ఇతరత్రా ప్రారంభించే విషయం ప్రస్తుతం తలపెట్టలేదు అని చెప్పారు అని తెలుస్తున్నది.

రాష్ట్ర ఉపాధ్యాయ పండిత పరిషత్తు

గుంటూరులో ఏర్పాట్లు

గుంటూరులో పై పరిషత్తు 15-వ వార్షిక మహాసభలు ఈ 25, 26 లలో ఆనరరీ లెఫ్టినెంట్ పి. వి. కృష్ణయ్య చౌదరిగారి అధ్యక్షతను జరుగుతవి. దువ్వూరి వేంకటరమణశాస్త్రి, పింగళి లక్ష్మీకాంతంగార్లు మున్నగువారు ఉపన్యసిస్తారు అని కార్యదర్శి జాస్తి వేంకటనరసింహారావుగారు కొల్లూరు నుంచి తెలుపుతున్నారు.

నెల్లూరు మండల ఉపాధ్యాయ పండిత పరిషత్తు

పై పరిషత్తు 6-వ వార్షిక మహాసభ నెల్లూరులో కనుపర్తి వెంకట సుబ్రహ్మణ్యం పంతులుగారి అధ్యక్షతను జరిగింది. పి. రామకృష్ణ రాయరుగారు ఆంధ్రభాష - నవీన బోధనా పద్ధతులను గూర్చి మాట్లాడారు. ధరణికోట వెంకట సుబ్బయ్యగారు అధ్యక్షులుగాను, చతుర్వేదుల సూర్యనారాయణ శర్మగారు కార్యదర్శిగానూ కార్యవర్గం ఎన్నికలు జరిగినవి. గుంటూరు మహాసభకు 10 మంది ప్రతినిధులను పంపతీర్మానించారు.

(ఎ. వి.)

కృష్ణామండల అర్చక సంఘసభ

డా॥ నందమూరి శ్రీనివాసాచార్యులు గారి అధ్యక్షతను కృష్ణామండల అర్చక సంఘసభ ఉయ్యూరులో ఈ 9 న జరిగింది. అధ్యక్షులు తమ ఉపన్యాసంలో, "ఆస్తికధర్మమునందును, ఆధ్యాత్మిక పరమార్థములందును కాంగ్రెస్ విశ్వాసము కలిగిఉన్నది. వాని ఔన్నత్యముకొరకే స్థాపిన సంస్థలను ఉత్తమస్థితికి తేగలరు. కాంగ్రెస్ విజయానికి తమ తమ పలుకుబడిని సభ్యులు వినియోగించాలి" అని చెప్పారు. రానున్న ఎన్నికలలో కాంగ్రెసు అభ్యర్థులకే తమ ఓట్లను ఇచ్చి కాంగ్రెస్ విజయానికై కృషిచేయాలని సభవారు తీర్మానించారు.

ప. గో. జిల్లా ఎల్. ఐ. ఎం. మహాసభ

నిడదవోలు, డిసెంబరు 7: డా॥ కోటేశ్వరరావుగారి అధ్యక్షతను ప. గో. జిల్లా ఎల్. ఐ. ఎం. ల మహాసభ జరిగింది. జిల్లా సంఘ వార్షికోత్సవం వచ్చే జనవరిలో ఏలూరులో జరుపుటకు తీర్మానించారు. సభవారు ఏలూరులో గత 18 న జరిగిన ప. గో. జిల్లా మెడికల్ అసోసియేషనులో, ఎల్. ఐ. ఎం. లను, వారి మాజీ ప్రిన్సిపాల్ కెప్టెన్ జి. శ్రీనివాసమూర్తిగారినీ 'క్వేస్చ్' అని డాక్టరు జి. శివరామ్ (డి. ఎం. ఓ) గారు నిందించడం అక్రమం అని ఈ రిమార్కును ఉపసంహరించుకో ఆ డి. ఎం. ఓ. గారిని కోరారు. ఈ విషయమై తగినవర్య తీసుకో రాష్ట్ర ఎల్. ఐ. ఎం. అసోసియేషను వారిని కోరారు. డాక్టరు యల్లాప్రగడ అయ్యపరాజుగారు పలుప్రాంతాల నుంచి వచ్చిన డాక్టర్లకు అల్పాహారవిందుచేశారు.

(స్వ. వి.)

గుంటూరు మున్సిపాలిటీ

గుంటూరు, డిసెంబరు 8: గుంటూరు పురపాలకసంఘ అత్యవసర సమావేశం ఈ రోజు ఉదయం జరిగింది. మద్రాసు గవర్నరు ప్రథమ సలహాదారు పర్ డి. ఎస్. శాస్త్రిగారు ఇక్కడికి వచ్చినప్పుడు వారికి ప్రత్యేక మహజరును సమర్పించడానికి తీర్మానించారు. (స్వ. వి.)

చెట్టినాడు జమీందారీ రైతులవిజయం

రు 80 ల భూమిశిస్తు రు3లకు తగ్గుదల!

చిత్తూరు, డిసెంబరు 10: అఖిలభారత కిసాన్ కాంగ్రెసు కార్యదర్శి ఎన్. వి. నాయుడుగారు ఈ క్రింది ప్రకటన చేస్తున్నారు:

చిత్తూరుజిల్లాకు చెందిన చెట్టినాడు ఎస్టేటులో చాలాగ్రామాలు వున్నవి. రాయలసీమ అంతటిలోనూ ఇది పెద్ద జమీందారీ ఎస్టేటు. చెట్టినాడు రాజా విపరీతమైన శిస్తు వసూలుచేస్తున్నందువల్ల ఎస్టేటురైతులు, కిసాన్ కాంగ్రెసు ప్రచారకులు ఇప్పటికి చాలా సంవత్సరాల నుంచీ శిస్తు తగ్గింపుకై ఆందోళన చేస్తూ వచ్చారు. ప్రతిపంటకూ ఎకరానికి రు 80ల వంతున శిస్తువసూలుచేస్తున్నారంటే ఎవరికైనప్పటికీ దిగ్భ్రమ కలగకమానదు. ఇది డెల్టాప్రాంతంలో సైతం ప్రభుత్వం వసూలుచేస్తున్న భూమిశిస్తుకు బాదాపు పదిరెట్లన్నమాట.

శిస్తు తగ్గింపుకుగాను అత్యంత అహింసాత్మక వైఖరిలో ఇప్పటివరకుజరిపిన ఆందోళన ఫలితంగా కొందరు రైతులు కారాగారశిక్షలు అనుభవించవలసివచ్చింది.

రాజాగారి ఏజెంట్లు రైతులపై బహుపట్టుదలతో క్రిమినల్ కేసులు పెడుతూ వుండేవారు. ఈ విధంగా పెట్టిన క్రిమినల్ కేసులవల్లా, బిలీల్‌దావాలవల్లా రైతులు బికాన్లయి పోవలసివచ్చింది.

జిల్లా కిసాన్ కాంగ్రెసువారు ఈఎస్టేటు రైతుల కష్టనిష్ఠురాలను జిల్లా రెవిన్యూ అధికారులకు ఎరుకపరుచుకున్నారు. అంతట చంద్రగిరి సబ్‌కలెక్టరు ఉస్మానీ (ఐ. సి. ఎస్.) గారు జమీందారీలోని కొన్ని భాగాలలో పర్యటనం చేశారు. రైతుల సమస్యను జాగ్రతిగా పరిశీలించారు. శిస్తును రు 80 ల నుంచి ఎకరానికి, పంటకు రు 2-13-0 కు తగ్గించివేశారు. ఐతే, కొన్ని ప్రాంతాలలో మాత్రం ఇప్పటికి రు 80 లే వున్నది. శిస్తు ఎక్కువగావున్న ప్రాంతాలలోకూడా, చంద్రగిరి సబ్‌కలెక్టరు నిర్ణయించిన రు 2-13-0 లనే అమలుపరచవలసిందని రాష్ట్రప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తున్నారు. రాజాగారు రు 80 ల శిస్తును వసూలుచేస్తున్న కారణంగా, రైతులు వ్యవసాయం చేయుటమే మానివేసి, భూమును వీడుపెడుతున్నారు. దేశ ఆదాయానికి ఇది పెద్ద దెబ్బ అనీ, జిల్లా ఆహారధాన్య సరఫరాలకు భారతలెచ్చిపెడుతుందనీ మనవి చేస్తున్నాను. చిత్తూరుజిల్లాలో కాంగ్రెసు అభిమానులైన న్యాయవాదులు దౌర్భాగ్యస్థితిలోవున్న ఈ రైతులకు అండగా నిల్వాలి. కిసాను లందరూ కిసాన్ ఉద్యమం కోసం, భారతస్వాతంత్ర్యంకోసం ఎక్కువ ఏకీభావంతో పనిచేయాలి.

చెట్టినాడ్ ఎస్టేట్ రైతులను అభినందిస్తూ ఆచార్య ఎన్. జి. రంగాగారు ఈకింది విధంగా ప్రకటిస్తున్నారు:

పంట ఒకటికి ఎకరానికి రూ 80 ల వంతున వున్న శిస్తు తగ్గింపుకై జయప్రదంగా పోరుసాగించిన చెట్టినాడ్ ఎస్టేట్ రైతులను అభినందిస్తున్నాను. ఈ అన్యాయపు శిస్తును ప్రతిఘటిస్తూ 1933 లోనే నేను ప్రచారంచేశాను. అప్పటి నుంచీ రైతులూ, జిల్లా కిసాన్ కాంగ్రెస్ నాయకత్వాన అహింసాత్మక పద్ధతిలో పోరుసాగిస్తూనే వచ్చారు. కారాగార శిక్షలు అనుభవించారు. ఆ స్తులను కోల్పోయినారు. యన్. వి. నాయుడు, పి. తిమ్మారెడ్డిగార్ల నాయకత్వం కింద రైతులు తమ పోరాటం యెంత న్యాయసమ్మతమైనదో ప్రభుత్వానికి నచ్చ చెప్పగలిగారు, జాతీయవాదులమని చెప్పుకొంటూ రాజాకు అనుకూలంగా కొంతమంది న్యాయవాదులు వాదించినప్పటికీ, రైతులు తమ పంతాన్ని నెగ్గించుకున్నారు. 80 లు వున్న శిస్తు, రూ 3 లకు తగ్గింది. ఇప్పటివరకూ మాగాణిలో చేరిన భూములను పెట్టభూములుగా ఎంచబడుతున్నవి. ఇది స్థానిక కిసానులు 12 సం॥ నుంచి సాగిస్తున్న పోరాటానికి విజయం. భారతదేశంలోని మిగతా జమీందారీ రైతులకు ఈ విజయం తగినంత ఉత్సాహం కలిగిస్తుందని విశ్వసిస్తున్నాను.

రుసుమూ రసీదులూ చేర్చాలి

పశ్చిమ కృష్ణాజిల్లా కాంగ్రెసుసంఘ ప్రధాన కార్యదర్శి పోతిన గణపతిరావు పాత్రుడుగారు ఇలా తెలుపుతున్నారు: అన్ని తాలూకా పట్టణ కాంగ్రెసుసంఘాలూ ఈ విషయాలను గమనించాలి. ప్రాథమిక సభ్యులను చేర్పించేగడువు ఈ నెల 15. తాలూకా పట్టణసంఘాలకు చేరవలసిన తేదీ ఈ 19. జిల్లాసంఘానికి చేరవలసిన తేదీ ఈ 22. రాష్ట్రసంఘానికి చేరవలసిన తేదీ ఈ 27. పై విషయాన్ని గమనించి ఈ 22 రాత్రితోగా రుసుము రసీదులు జిల్లాసంఘానికి చేర్చాలి.

THE ALLURING Fragrance MEN LOVE

పురుషులు ప్రేమించు మనోహర పరిమళం

మీ గుండె బంధించి కొట్టి రోజంతా మీ చుట్టూ వ్యాపించి యుండే మనోహరమైన పరిమళ సౌరభంగలిగిన సబ్బు కొనుగోలు చేయండి. నల్లెలా మీ మీ మనోజ్ఞతకు దివ్యసౌరభము. అది ముఖమండలము నందు నవ్వు వెన్నెలను కాయించి పురుషులను స్వప్నములలో తేలాడుచుండును.

PERFUMED JASMINE Soap

బాంబే సోప్ ఫ్యాక్టరీ, బొంబాయి 3.
ఏజంట్లు: దారా పి. మూస్ 48, బందరు వీధి, జి. టి. మదరాసు

లక్సిల్

చాకొలెట్ బిళ్లలవలె మంచి రుచికరమైన విరేచనకారి బిళ్లలు. సర్వసామాన్యముగా అందరు వాడుచున్నారు.

BENGAL CHEMICAL
CALCUTTA :: BOMBAY

ఏజంట్లు:-ఎన్. దేశాయి గొండర్ అండ్ కో, 41, బందరువీధి, మదరాసు.

స్నేహంకొరకు ఉపాయము

చుట్టునూ పరిచయం లేనివారైనప్పుడు రైలు ప్రయాణపు విసుగును పోగొట్టునదేదీ కనుపించదు. అప్పుడు వర్జీనియా నం. 10 సిగరెట్టు డబ్బాను తీసి మీ ప్రక్కనున్న ప్రయాణీకునకు సిగరెట్టును ఇయ్యండి. ప్రతి ఒక పారి పొగవదిలినప్పుడు ఆ పొగలతో పాటు మీ కీ భావం, మొహమాటము అంతరిస్తూ పోతాయి. అంతేకాదు, సిగరెట్టు అనంద్నాన్ని మీ రిద్దరు సమానంగా అనుభవిస్తున్నందున ఇద్దరి మధ్యనూ స్నేహం యేర్పడుతుంది.



నంబర్ టెన్
వర్జీనియా

ఉత్తమమైన సిగరెట్
జేమ్స్ కారల్‌టన్ లిమిటెడ్ లండన్

NTK 129 TG

కావలెను

ఆంధ్రజిల్లాలలో మా కంపెనీ నిప్పు పెట్టెలను విక్రయించుటకు ప్రతినిధులు కావలెను. వెంటనే ఇంగ్లీషులో వ్రాసికొనుడు. Sales Manager, Standard Match Industries Ltd., 378, Hundred Feet Road, Mysore City

WANTED

WANTED CANDIDATES desirous of services in Railways. Free Lodging, Monthly Scholarship & Railway fare terms' Apply with Stamp to: The Principal, Modern Railway Commercial & Telegraph College, Ambala City.

కార్మిలో
బాల సంరక్షణి



బిడ్డలకు శక్తియు మలబద్ధము, ఉబ్బసము, పురుగులూటలు, కొక్కెలు, జ్వరము, యీర్కులు, శోథి వంటి రోగములను నివారించుచున్నది. దంతోత్పత్తిని సులభతరమగా జేయుచున్నది. బిడ్డలను బలాఢ్యులుగాను, కార్యదక్షులుగాను జేయుచున్నది.

బుడ్డి ఒకటి ఖరీదు రూ. 1
పుస్తకము ఉచితము

కన్సల్టాన్సీ—డి. శ్రీనివాస్ కెంబర్ అండ్ సన్సిక్ తపాలుపెట్టె, 250, బొంబాయి.
స్టాక్సు—దాదా బ్రదర్స్ కంపెనీ, మద్రాసు
ఇతర యూరోలో అన్ని వాపులందును కొనుడు

ఘనసారచందిని

ఇది ఎర్రపు, తెలుపు, పసిరి, చుట్టుగల అంటువ్యాధులను శీఘ్రము నంపివేయు కుసుమవ్యాధులకు అద్భుతముగా పనిచేయును. వీసా రు 1/12/-, అసాధారణమగు చందిని అత్తరు వీసా 1 కు 0-12 0

సర్వసంజీవి మాత్రలు

ఇది సర్వరోగహరం. కొరకు, మచ్చలు, చర్మరోగములు, కుష్ఠు మొ॥ వ్యాధులను నిర్మూలముచేయుటలో అద్భుతమైనది. 20 మాత్రలు వీసా రు 1-8. పోస్టేజి ప్రత్యేకం

పి. శి. ఏ. అండ్ కంపెనీ,
ఆయుర్వేదనమూనాలు, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

హింద్ సైకిల్సు



ఇదివరకుకంటె హెచ్చుగాను మేలుగాను దొరకును.

HIND CYCLES

హింద్ సైకిల్సు లిమిటెడ్, 250, వర్లి, బొంబాయి.
మేనేజింగు యేజంట్లు: బిర్లా బ్రదర్సు లిమిటెడ్.
స్వదేశ సంస్థానములలో సహా మద్రాసు ప్రెసిడెన్సీకి, యేజంట్లు:—లీలక్సు ట్రేడింగ్ కంపెనీ, 44. అల్లిమలైవీధి, తిరుచునాపల్లి.
బ్రాంచి: 11. బ్రాడ్వే, మదరాసు.

చెరకు గానుగలు

మావద్ద తయారైన చెరకు గానుగలు (కంప్లీటు)న్ను, చెరకు గానుగల అడ్డలు (రబ్బు)న్ను-31 బందరు పేటరన్ పెళ్లేరు రబ్బర్లున్ను, చుమురుగాట్నములు, పప్పుగాట్నములు అమ్మకమునకు సిద్ధముగా యున్నవి. ఫైరుబాక్సు, వాటరు జాకట్లు, యింజనుసామానులు, మిల్లుసామానులు, వెంటవెంటనే తయారుచేయబడును.

నేషనల్ ఇంజనీరింగ్ వర్క్సు,
చోడె అప్పారావు, కాకినాడ.

నోటీసులు

నర్సాపురం డి॥ మునసబు కోర్టులో
E. P. 246/45 S. C. 136/34

వాది:—కొసా బ్రహ్మం
ప్రతివాదులు:—పెద్దిట్టి పెల్లిది వగైరా.

సదరు నెంబరులో 2 వ ప్రతివాది స్త్రీరాస్తి వేలం నోటీసులు నిమిత్తం 11-1-46 తేదీకి వాయిదా వేశారు. గనుక సదరు తేదీ పగలు 10 గంటలకు 2 వ ప్రతివాది స్వయముగానైనా, వకీలుగానైనా, ప్లీడరుగానైనా కోర్టువారు రెదుటి హాజరై తగు సమాధానములు తెలియపర్చుకొనవలెను.

పెద్దాడ రాజలింగమూర్తి
వాది ప్లీడరు.

నర్సాపురం డి॥ ము॥ కోర్టులో
O.S. No. 211/37—E.P. No. 280/45

వాది:—నంబూరి మత్స్యం సా॥ ఆచంట.
ప్రతివాదులు:—1 కడలి శేషమ్మ 2 దొంగ సుబ్బారాయుడు, ఆచంట 1 వ ప్రతివాది ప్రస్తుతం రంగూన్‌లో వున్నది.

ఈ నెలరులో వాది ప్రతివాదులు పయిన పొందిన తనఖాపత్రికి బాకీకి తాకట్టాస్తి వేలం వేయించవలసినదిగా వాది వారంటు దరఖాస్తు దాఖలు చేశినాడు. అందుకు C. P. C. 21 ఆ 22 రూలు నోటీసు వాయిదా 20-12-1945 తేదీకి వేయబడినదిగనుక ప్రతివాదులకు వుండే తగు సమాధానములు సదరు తేదీని 10 గంటలకు నర్సాపురం డి॥ మునసబుకోర్టువారి యెదుట హాజరుఅయి తెలియచేయుకోవలసినదిగా యిందు మూలకముగా తెలియచేయనైనది.

మామిల్లపల్లి శోభనాద్రాచార్యులు,
బి. ఎ., బి. ఎల్., వాదికరుపు వకీలు.
నర్సాపురం, పశ్చిమ గోదావరి జిల్లా.

మెదడుకు-నరములకు

అశ్వగంధాది లేహ్యం

బంగారము: కస్తూరి గలది

సుఖము, నిద్రత్తువ, శుక్రవృద్ధియు, వీర్యము పలురకములు, కరములబలహీనత, మధ్య నపుంసకత్వమును, మొదలగునవి కూయాయి పుష్టి కేశము, కలుగును, సంభోగశక్తి అతిశయించును అత్యంత వీర్యవృద్ధికరము, బుద్ధిహీనులగువారికి అమృతము. అత్యస్మృతులకు శీఘ్ర రసాయనం. 20 రోజులకు 20 తు॥ డబ్బీ రూ. 3/8 పోస్టు ఖర్చు 12 అ.

చరకాశ్రమం (రిజిస్టర్డు)

95, పట్నంబజారు :: గుంటూరు.
బ్రాంచీలు:—నరసాపురం, రాజమండ్రి, బళ్లారి.

చేనేతపరిశ్రమాభివృద్ధి

సర్ శ్రీరాంతి రామమూర్తిగారి ప్రసంగం

చెన్నపురి, డిసెంబరు 12: "చేనేత పరిశ్రమాభివృద్ధికి సహకార సద్దరుపై రిజిస్ట్రారుగారు ఒక ప్రణాళికను ప్రభుత్వంవారు ఆలోచిస్తున్నారు. దాని ప్రకారం రాష్ట్రంలో 500 చేనేత పారిశ్రామిక సంఘాలు, 50,000 మగ్గాలు, 30 సిద్ధం ఫ్యాక్టరీలు, 20 వడుకు నూలు మిల్లులూ ఉంటాయి. పారిశ్రామిక సంఘాల వస్త్రాలకిగాను రాష్ట్రసంఘానికి మిల్లులు నుంచి నిర్ణీతకోటా ఉండాలి." అని మద్రాసు ప్రభుత్వ అధ్యయిజరు శ్రీ శ్రీరాంతి రామమూర్తిగారు నిన్న సాయంత్రం చెన్నరాష్ట్ర చేనేత పారిశ్రామిక సహకార సంఘాల ఆధ్వర్యాన జరిగిన ప్రథమ మహాసభను చెన్నపురి ఆంధ్రమహాసభా భవనంలో ప్రారంభిస్తూ చెప్పారు.

శ్రీరామమూర్తిగారు ఇంకా ఇల్లా చెప్పారు:-"చేనేతపరిశ్రమను రక్షించి నిలపాలె ననటంలో ఈ దేశంలో భిన్నాభిప్రాయాలు లేవు. వ్యవసాయకులకు, తీరిక కాలంలో చేతులలో పని కల్పించి చాలా మందికి జీవనాధారం కల్పిస్తుంది. అందుకుగాను ఈ పరిశ్రమను నిలబెట్టే, ఈ సభవారు చేసిన-సూచనల ప్రభుత్వంవారు జాగ్రత్తగా సానుభూతితో ఆలోచిస్తారు. ఇంతవరకూ ప్రభుత్వంవారు పెట్టిన చేనేత పారిశ్రామిక పాఠశాలలవల్లా, ప్రయోగపాఠశాలలవారికి ఇచ్చిన సహాయంవల్లా అంత ప్రయోజనం కనిపించలేదు. దిగుమతి నూలుపై వచ్చే సుంకం వసూళ్ళలో రూ 68,000 భారతప్రభుత్వంవారు చేనేత పరిశ్రమకు గ్రాంటుగా ఇవ్వనిర్ధారించారు.

1935 లో స్థాపించిన ఈ సంస్థ క్రింద ఇప్పుడు 34 సొసైటీయములు, 3 చేనేత ఫ్యాక్టరీలు, 4 అద్దకం ఫ్యాక్టరీలు 322 సంఘాలు, 27,000 మగ్గాలు పనిచేస్తున్నయి. 30,000 మంది సభ్యులు ఉన్నారు. భారతప్రభుత్వానికి తోడు, రాష్ట్ర ప్రభుత్వమూ, సెంట్రల్ బ్యాంకూ కూడా తోడ్పడుతున్నయి."

శ్రీ ప్రగడ కోటయ్యగారు ప్రతినిధులకు స్వాగతమిస్తూ ప్రభుత్వమిచ్చే గ్రాంటు సిబ్బంది ఖర్చులే మింగేస్తున్నాయనీ, ప్రభుత్వమువారి కటాక్షము, మిల్లు యజమానులపై నుంచి, చేనేత పారిశ్రామికుల పైకి మళ్లించాలనీ దేశములో మిల్లు జయమానులు తలపెట్టిన రీతిన బట్టలమిల్లులు పెంపకం జరిగితే తమ పరిశ్రమ నిలచేతావు. ఉండదనీ ప్రభుత్వమువారి సమస్యను న్యాయంగా పరిష్కరించాలనీ చెప్పారు.

'గ్రాంటు చాలదు'

సభకు అధ్యక్షతవహించిన శ్రీ దామెర్ల రమాకాంతరావుగారు ఇల్లాంటి సభలతమ ఉద్యమాభివృద్ధికి చాలా తోడ్పడతాయన్నారు. ఈ సంఘానికి కేంద్ర ప్రభుత్వంవారిచ్చే గ్రాంటుచాలదు. యుద్ధంవల్ల వచ్చిన లాభాలను పనివారికి బోనసుల ద్వారా ముట్టజెప్పటం అవసరం. గత పదేళ్లల్లోనూ రాష్ట్రసంఘము ప్రాథమిక సంఘాల కిచ్చిన సబ్సిడీ రూ 25000 లకు మించలేదు.

రాష్ట్రసంఘంవారి విషయంలో అభ్యుదయ మార్గాన్ని తొక్కాలి. సహకార శాఖవారుగూడా ఈ పరిశ్రమ ఎడ తమ విరోధభావాన్ని వదిలెయ్యాలి. రాష్ట్ర సంఘానికి ప్రాథమిక సంఘాలవారి చిత్తం వచ్చిన అధ్యక్షుని ఎన్నుకోమనటం సబబు. రాష్ట్రసంఘాలలోని సభ్యులు గూడా కలంలో పక్షపాతం మానెయ్యాలి. నూలు కొరత తీర్చాలి. విదేశ పోటీయంలేని, మిల్లు పోటీ ఎంలేని ఈ పరిశ్రమను రక్షించాలి. యుద్ధంవల్ల పరిశ్రమ కొంచెం బాగుపడ్డా ముందు రోజులు ఆశాజనకంగా లేవు."

తీర్మానాలు

రాష్ట్ర చేనేత సహకార సంఘానికి పారిశ్రామిక ప్రతినిధినే అధ్యక్షునిగా ఉండనివ్వాలనీ భాషాప్రాంత రాష్ట్ర సంఘాలు నిర్మించాలనీ, ముడిసరుకుల వ్యాపారంలో మధ్యవర్తుల తొలగించి సహకార సంఘాలద్వారా సరఫరా జరిగించాలనీ, తీర్మానాలుచేశారు.

మిల్లు పోటీనుంచి చేనేత పరిశ్రమను రక్షించటానికి మిల్లుబట్టలు వినియోగాన్ని మితపరచాలనీ, చవుకధరలకు ముడివస్తువులు అందచెయ్యాలనీ మిల్లువస్త్రాలపై పన్ను విధించాలనీ, కొత్త మిల్లుల స్థాపించరాదనీ, శాసనసభలో కొన్ని స్థానాలను తమకు ప్రత్యేకించాలనీ, రంగుల రసాయన ఉత్పత్తిశాలను ఈ రాష్ట్రంలో స్థాపించాలనీ, రాట్నము, మగ్గము సందర్భంలో ఉత్పత్తి పెంచటానికి పరిశోధనలు జరిగించాలనీ రాష్ట్ర అవసరాల ముందుచూచి నూలును ఇతర ప్రాంతాలకు యెగుమతి చెయ్యాలనీ, నూలు పంపక ప్రణాళిక పారిశ్రామిక ప్రతినిధుల సలహాతో న్యాయంగా జరిపించాలనీ, పెట్టుబడిదారుల బారినుండి తప్పించుటకు రాట్నపరిశ్రమను ప్రభుత్వంవారు పెంపొందించాలనీ సభవారు తీర్మానాలు చేశారు.

తయ్యనిమాటలు తృప్తినివ్వవు

వైస్రాయి ప్రసంగంపై ప్రొ॥ రంగా వ్యాఖ్య

మద్రాసు, డిసెంబరు 11: "వైస్రాయి ఎన్నితియ్యనిమాటలు చెప్పజాలిరా మారిజన్ కేబెల్‌మాటల అంతిరార్థం. సూక్ష్మంగా చూస్తే వారికీ మనకీ ఉండే అగాధం రోజురోజుకీ దూరమైపోతోంది" అని ఆచార్య ఎన్. జి. రంగాగారు వైస్రాయి ప్రసంగంపై వ్యాఖ్యచేస్తూ చెప్పారు.

శ్రీ రంగాగారు ఇల్లా చెప్పారు:

"భారతదేశం అఖండమని మనమంటాం. భారతదేశంలో బహు ప్రభుత్వాలప్రసక్తి వారు తెస్తారు. మా దేశం వదలిపొండని మనమంటాం. వారామాటను కొరగాకుండా తీసిపారవేస్తారు. స్వాతంత్ర్య సమరానికి సంసిద్ధ మహాలని మనమంటాం ఇదిగో మా చేతులలో ఆయుధాలకు పనికల్పించవలసి వస్తుందని వారు బెదరిస్తారు. అయినా భారత జాతీయ సేన పట్ల మనమంబద్ధంగా ఉన్నామని చెబుతూ, రాజభక్తిని ప్రదర్శించిన సేనను ఆకాశానికి ఎత్తుతారు వారు. భారత జాతీయసేన ఉదాత్త ఆశయాలను, మహత్తర దేశభక్తినీ స్తుతిస్తాము మనం. ఇండోనీషియాలో మనసేనల వారు ఉపయోగించడం ఖండిస్తాం మనం. ఇండోనీషియా స్త్రీల పిల్లల రక్షణభారం తమపైనున్నట్లు వారు చెప్తారు. ఇండోనీషియా ప్రజ దాస్య శృంఖలాల తెంపుకో చూస్తోంది.

మనం గూడా పూర్ణమైన, బలయుతమైన అధికారాన్ని కోరుతున్నాం. వద్దు మెట్రో ఆంటూన్న కామన్వెల్తులో ఉందామంటారు వారు. మనం దేనికైనా సరే సర్వాయత్తం కావటమే ప్రత్యామ్నాయం. అందుకు మహాత్ముని చక్రధర నిర్మాణ సూత్రావలంబనం, కేంద్రశాసనసభ యెన్నికల ప్రణాళికల ఉద్దేశాల ఆచరణ యిదే మనకు శరణ్యం.

ఎన్నికల ప్రణాళిక

(2-వ పేజీ తరువాయి)

రాజ్యాలతో భారతదేశము ఎక్కువ సభ్యతగా ఉండాలి. భారతదేశము తనస్వాతంత్ర్య పోరాటమును దౌర్జన్యరహితంగా సాగించుచున్నది. అందువల్ల అహింసా విధానమును అవలంబించిన ఈ రాజ్యము ప్రపంచశాంతికి అధికంగా తోడ్పడగలదు. ఇతర పరాధీన రాజ్యములు దాస్యవిముక్తికి కూడా భారతదేశము పూనుకొని పనిచేయవలెను. పరాధీనత తొలగిపోయి స్వాతంత్ర్య మేర్పడుటవల్లను, సామ్రాజ్యకాంక్ష నిర్మానింపబడుటవల్లను మాత్రమే ప్రపంచమందు సుస్థిరశాంతి యేర్పడగలదు.

1942 ఆగస్టు 8 తే అ. భా. కాంగ్రెసు కమిటీవారు చేసిన తీర్మానము భారతదేశ చరిత్రలో చాలా ప్రసిద్ధమైనది. ఆనాటి తీర్మానమునే కాంగ్రెసు నేటికిని శిరసావహించుచున్నది. అదియే కాంగ్రెసుకు నేడు స్వాతంత్ర్యసమర నినాదముగానున్నది. దానినే కాంగ్రెసు నేడు పునశ్చరణ చేయుచు ఎన్నికలకు సిద్ధమవుచున్నది.

రాబోవు ఎన్నికలలో యావద్భారతదేశమును కాంగ్రెసు అభ్యర్థులనే అభిమానించి వోట్లిచ్చవలసినదని కాంగ్రెసు మహాసభ కోరుచున్నది. మనదేశముయొక్క భవిష్యదభివృద్ధికి ఇది మహోత్కృష్టమైన తరుణము. ఆయువుపట్టువంటి ఈసమయంలో ప్రజలందరు కాంగ్రెసుపక్షమున చేరవలయును. ఈ ఎన్నికలలో వ్యక్తిగతమైనట్టియు, స్వకీయాభిమానములతోడినట్టియు రాగద్వేషములను వహించకూడదు. అందరికీ భారతదేశ స్వాతంత్ర్యమును సాధించవలెననే లక్ష్యమొక్కటే ప్రధానముగా నుండవలయును. అది లభించిన పిమ్మట కోరెడి ఇతర అధికార స్వాతంత్ర్యములన్నీ హస్తగతము కాగలవు. భారతీయుల స్వాతంత్ర్య దీక్షా ప్రమాణమును అనేక పర్యాయములు చేసియున్నారు. ఆసంకల్ప మిప్పుడు ఈడేరవలసియున్నది. ఆసంకల్పముతోనే మన మనేక పర్యాయములు ఏకముఖంగా వ్యవహరించాము. ఈ ఎన్నికలు మన కిప్పుడు పరీక్షాసమయము. మందుముందు సాధించవలసిన మహత్తర కార్యములకు మనకిది ప్రారంభసన్నాహము. కాబట్టి భారతదేశ స్వాతంత్ర్యమును పరమావధిగా పరిగణించెడి వారందరునూ ఈ పరీక్షా సమయములో ఆత్మధైర్య విశ్వాసములతో స్వప్నలీలగా నున్న స్వాతంత్ర్యమును సాధించుటకు సంసిద్ధులై ముందంజ వేయవలెను.

నేటి శీతోష్ణము

మదరాసు, డిసెంబరు 12:

అత్యధికోష్ణము	78 డిగ్రీలు
అల్పోష్ణము	63 ,,

భారత ఎన్నికలు

పార్లమెంటులో హెండర్సన్ సమాధానాలు

డా॥ లోహియా గారి ప్రాసిక్యూషన్

లండన్, డిసెంబర్ 10: నేడు పార్లమెంటు సభ్యులు ఇండియా ఉపకార్యదర్శి హెండర్సన్‌కు వేసిన ప్రశ్నలలో ఎన్నికల విషయాలే ముఖ్యంగా అడిగారు.

ఒరిస్సాలో ఎన్నిక జాబితాలు సవరించేటప్పుడు వోటింగు అర్హతగల వర్కర్ల పేర్లు తెలియజేయవలసిందని ఫాక్టరీసొంత దార్లను మాత్రమే అడిగారనే విషయం మీరెరుగుదురా? అని గెలాషెర్ ప్రశ్నించాడు. దీనికి సమాధానమిస్తూ హెండర్సన్ ఇలా అన్నాడు:—

"వోటింగు అర్హతగల వర్కర్ల పేర్లు కేవలం ఫాక్టరీ మానేజర్ల ద్వారానే గాక, ట్రేడ్ యూనియన్ల ప్రతినిధుల ద్వారా కూడా విచారిస్తారు. "కాని ట్రేడ్ యూనియన్ల ప్రతినిధులను ఫాక్టరీ మానేజర్లే యెన్నుకుంటున్నారు ఇది చాలా అసమంజసం" అని గెలాషెర్ అన్నాడు. "అది లా" అని హెండర్సన్ అన్నాడు. "అయితే లాను మార్చరాదా?" అని గెలాషెర్ ప్రశ్నించగా దానికి హెండర్సన్ జవాబివ్వలేదు.

రెజినాల్డ్ సొరెన్సన్ వేసిన ఒక ప్రశ్నకు సమాధానం చెబుతూ హెండర్సన్ యిలా అన్నాడు: అన్ని పార్టీలకు రేడియోద్వారా యెన్నికప్రచారాలు చెయ్యడానికై సమాన సౌకర్యాలు కల్పించడం చాలా కష్టం. అందుచేతనే రేడియోద్వారా యెన్నికప్రచారాలు చెయ్యడానికి యేర్పాట్లు చెయ్యలేదు.

పంజాబు ఎన్నిక జాబితాల సవరణ గూర్చి మాట్లాడుతూ విలియమ్ గెలాషెర్ ఇలా ప్రశ్నించాడు.

పంజాబులో వోటరు దరఖాస్తులు పెట్టుకోడానికి అక్టోబరు 9 ఆఖరు తేదీగా నిర్ణయించారు. లాహోర్లో దరఖాస్తు లెక్కడ దొరికేదీ అక్టోబరు 3 వ తారీఖునగాని ప్రచురించలేదు; ఇతర త్రా ప్రచురించడం ఇంకా ఆలస్యం అయింది. ఇట్టి పరిస్థితులలో సమగ్రమైన వోటరు జాబితాలు తయారవడం అసంభవం. ఈ విషయంలో మీరేమిచేయ తలపెట్టారు?" ఈ విషయం నే నేమీ ఎరుగను. పంజాబు గవర్నరును రిపోర్టు పంపించవలసినదని అడుగుతాను.

బర్మావోటరు జాబితాల గూర్చి డ్రిబెర్గు ప్రశ్నించగా హెండర్సన్ ఇలా అన్నాడు: "ఏ ఇతరహోదా వారు వోటింగుకు అర్హులో ఇంకా నిర్ణయించనిదే వోటరు జాబితాలు తయారు చెయ్యడమెల్లాగు?"

ఆర్థర్ హెండర్సన్ లిఖిత పూర్వకంగా ఈ క్రింది ప్రశ్నలకు సమాధానమిచ్చాడు. కమ్యునిస్టు సభ్యుడు పిరాటిన్ ఇలా అడిగాడు:—సాజహాన్‌పూర్‌లో ప్రభుత్వ దర్జీషాపులలో పనిచేస్తున్న 2 వేలమంది వర్కర్లకు, వారి ట్రేడ్ యూనియన్ రెండేళ్ల క్రిందట స్థాపించబడలేదనే కారణంచేత, వోటులేకుండా చేశారు. వీరిని రానున్న ఎన్నికలలో పాల్గొనవివ్వడానికి వీలుండదా?"

హెండర్సన్ ఇలా జవాబిచ్చాడు:—"ఏ ట్రేడ్ యూనియన్ అయినా కనీసం రెండేళ్లపాటు అమలులో లేందే, దాని సభ్యులకు లేబర్ నియోజకవర్గపు ఎన్నికలలో పాల్గొనే అర్హత లేదు. ఇది రాష్ట్రీయ ఎన్నికలకు సంబంధించిన 'లా'. ముందు ఈ 'లా' సవరించనిదే పై జెప్పిన వర్కర్లను వోటరు జాబితాల్లో చేర్చుకోడానికి వీలుండదు. ఒకవేళ ఈ 'లా' సవరించాలనుకున్నా, ఎన్నికల ముందుగా జరగటం అసంభవం:"

పిరాటిన్ ఇంకో ప్రశ్న వేశాడు:—

మదరాసు ప్రభుత్వము కందస్వామి, అమృతలింగం, అనే ఇద్దరు కమ్యునిస్టులను వారివారి జిల్లాలలోంచి బహిష్కరించింది. ఈ బహిష్కారోత్తరువులను రద్దు చేయనిదే వారు ఎన్నిక ప్రచారంలో పాల్గొనటానికి వీలుండదు. వారి పేర్లను వోటరు జాబితాలలోకి ఎక్కించవలసియున్నది. దీనికి మీరేమి చేయనున్నారు? ఈ విషయమై దర్యాప్తు చేస్తానని హెండర్సన్ జవాబిచ్చాడు. ప్రస్తుతం ఆగ్రా సెంట్రలు జైలులో నిర్బంధితుడై ఉన్న డా॥ రామ్‌మనోహర్ లోహియా గూర్చి క్రిఫెన్ డేవిస్ వేసిన ప్రశ్నకు హెండర్సన్ ఇలా జవాబిచ్చాడు:- డా॥ లోహియా చర్మవ్యాధి చాలవరకు నయమైపోయిందని భారత ప్రభుత్వానికి మెడికల్ రిపోర్టు వచ్చింది. లోహియాగారి తూకం కూడా హెచ్చింది. లాహోరు ఫోర్టు పరిస్థితుల గూర్చి లోహియా కావించిన ఆరోపణలు నిరాధారమైనవి.

లోహియాగారిని ప్రాసిక్యూషన్ చెయ్యడం విషయమై ప్రభుత్వమువారు ఆలోచిస్తున్నారు."

ఇప్పటి నుండే
ఫ్యాన్సీ పెట్టెలలో
ఫౌంటెన్ చాకొలెట్లు,
టాఫీలు, క్యారమెల్సు
క్రిస్టమస్ అండ్ కొత్త సంవత్సర మునకు
ఆకర్షణీయమైన అట్ట,
తగరం ప్యాకింగులలో ఫస్టిబ్యూషనుకు దొరకును.
ఏజంట్సు:
వి. రాజగోపాలన్
81 ముల్లాసాహెబ్ వీధి,
జి. టి. మద్రాసు.
Kittu's

నీటక్క దనము కాపాడుకో
కాంతి సబ్బు
సెల్సు డిపో: 158-బి, బ్రాడ్వే, జి.టి. మద్రాసు

మీ రేల సన్నముగాను అందముగాను ఉండగూడదు

అందము చర్మము పైభాగమునే గాక రక్తనాళములవరకు అంటియున్నది. అందమైన కండ్లు, ఆ ముఖ లావణ్యాము లోపలి ఆరోగ్యమువల్లనే కలుగును. లోపలి ఆరోగ్యమునకు, మర్మము బైల్ బీన్సు.

కాబట్టి మీకు లావణ్యయుతమైన మనోహరమగు సుందరరూపము కావలెనని కోరుదునేల, సర్వకాలములయందు ఆరోగ్యముగా నుండవలెనని యిచ్ఛగించు నేల,

ప్రతిరాత్రియు రెండు బైల్ బీన్సు పుచ్చుకొనవలెను సూత్రమును అనుసరించుడు

ప్రతిరోజు 1,000,000 బైల్ బీన్సులకుమైగ అమ్మబడుచున్నవి కొత్తస్టాకులు వచ్చినవి.

లోకల్ ఏజంట్సు:—
దాదా అండ్ కో., పి. టి. మదరాసు.

బైల్ బీన్సు పనిచేయుటకు ధము:—బైల్ బీన్సు శుద్ధమైన దుంపపదార్థములనుండి తయారుచేయుటచే ప్రతిరాత్రియు సుఖముగా సేవించవచ్చును. అవి శరీరమును బలపర్చును, రక్తమును శుద్ధపర్చును, ప్రతిదినమును సుఖవిరేచనమగునట్లు చేయును.

BILE BEANS

బైల్ బీన్సు మీకు ఆరోగ్యమును, సుఖమును, అందము నిచ్చును



ఈ ఇద్దరు బిడ్డలకును దాని శ్రేష్ఠమైన గుణము తెలియును

ఉడ్‌వర్డ్స్ గ్రైప్‌వాటర్ బిడ్డలను రక్షించుచున్నది

WOODWARD'S
GRIPE WATER
keeps baby well

"పాములతో పోరాడు" గుర్తుగలదే అసలైన వుడ్‌వర్డ్సు గ్రైప్‌వాటర్. కాబట్టి తమబిడ్డల క్షేమంకొరకై తల్లులు దీనిని బాగా గమనించవలెను.

I-WW109-117 TEL W: WOODWARD LTD. LONDON, ENGLAND

ఎక్స్ట్రా ఫైన్ ఎలా సిగరెట్లను ప్రజలు అంతకంతకు విశేషముగా వాడుచుండుటవల్ల, ఇతర రకములు ఎలా సిగరెట్లకు బదులుగా చలామణీ చేయబడుచున్నవి. అందువల్ల దానిని నివారించి, ఎలా సిగరెట్లను త్రాగు అక్షరలకొలది ప్రజలు వాటిని సులభముగా చూచుటతోడనే గుర్తించుటకు గాను, సిగరెటుమీది రకము పేరు పెద్ద అక్షరములతో నల్లరంగులో వ్రాయబడియున్నది.

నెం. 1 రు. చిత్రములో క్రొత్తదిగా చూపబడినది.
నెం. 2 దులో పాతపద్ధతి చూపబడినది. దానిని బాగుగా గమనింపుము.
అది 50 సిగరెట్ల టిన్నులలోగూడ దొరకును.

Greens' Advtg. Ser. (G T 300) Golden Tobacco Co. Bombay 24

Edited, Printed & Published by S. Sambhu Prasad at the Andhra Patrika Press, No. 7, Thambu Chetty Street, G. T. Madras